# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి, హైదరాబాద్: సంపుటి : 01, సంచిక : 166, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శనివారం - 24 - ఆగష్టు - 2024


## సీఎం రేవంత్‌తో మందకృష్ణ మాదిగ భేటీ : సీఎం ట్వీట్



హైదరాబాద్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గురువారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ఈసందర్భంగా మందకృష్ణతో పాటు మంత్రి దామోదర రాజనరసింహ,

# గ్రామ సభలు -ఇండియా రికార్డ్...

- రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు
- దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ
- ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదం
- 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన
- స్వయంసమృద్ధితో పంచాయతీలు కళకళలాడాలి
- గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక
- పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవం
- గ్రామ ప్రత్యేకతలకు బ్రాండ్ రావాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం
- సోషల్ ఆడిట్ పకడ్బందీగా చేపడతాము
- విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



మంగళగిరి :'ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక,జవాబుదారితనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం. దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేయనున్నారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన దేశంలో ఎన్నడూ లేనట్లుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చించేందుకు



## సీఎం చంద్రబాబుకు వాలంటీర్ల భారీ షాక్?

విజయవాడ,కోస్తా లీడర్ ప్రతినిధి :ఏపీ అసెంబ్లీకి

# వాదనలు చేయొద్దు...

# "సుప్రీం" ఆగ్రహం

- "సోషల్ మీడియా స్టోరీస్ నో....
- ఆధారంగా వాదనలు వినిపించవద్దు":
- కోల్ కతా డాక్టర్ హత్యాచారం
- సోషల్ మీడియా కథనాలు
- వదంతులు నమ్మవద్దు..
- ఆ ఆఫీసర్ హాజరు కావాలి
- కేసులో సుప్రీంకోర్టు ఆగ్రహం



కోల్ కతా రేప్-మర్డర్ కేసు విచారణలో సుప్రీంకోర్టు పలు ఘాటు వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా వాదనలు వినిపించవద్దని, తమ వద్ద పోస్ట్ మార్టం రిపోర్ట్ ఉందని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని గందరగోళం చేయవద్దని కోరింది. కోర్టులో వాదనలు వినిపించడానికి సోషల్ మీడియాను వాడవద్దని సూచించింది.

ఢిల్లీ : కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో ఆగస్టు 9న అత్యాచారం, హత్యకు గురైన 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్ శరీరంలో 151 ఎంజీ వీర్యం ఉందన్న వాదనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గురువారం తోసిపుచ్చారు. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్యకు సంబంధించిన సుమోటో కేసును జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం గురువారం విచారించింది.విచారణ సందర్భంగా ఓ లాయర్ మాట్లాడుతూ.. బాధితురాలి శరీరంలోని వీర్యం గురించి పోస్ట్ మార్టం నివేదికలో ఏముందో వివరించబోతుండగా, సీజేఐ ఆయనను అడ్డుకున్నారు. 'దీన్ని గందరగోళం చేయవద్దు. కోర్టులో వాదనలు వినిపించేందుకు

## మీ అవసరం పార్టీకి ఎంతో ఉంది

### వైఎస్ జగన్



తాడేపల్లి :ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సీఎం అయ్యాక.. ఎక్కడా ధర్మం, న్యాయం కనిపించడం లేదని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. తాడేపల్లిలోని తన నివాసంలో గురువారం లాయర్లతో సమావేశమైన జగన్.. కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని వ్యాఖ్యానించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల ఎదుటే క్రైమ్ జరుగుతోందన్నారు. బాధితులను కాపాడాల్సిన పోలీసులు.. తిరిగి వారిపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.'ఎక్కడో ఆఫీసులో పేపర్లు కాలిపోతే.. రామచంద్రారెడ్డికి ఏం సంబంధం. ఎవరు అధికారంలో ఉన్నారు.. ఏవరి హయాంలో పేపర్లు కాలిపోయాయి. ఒక ఆఫీసులో పేపర్లు కాలిపోతే.. ఇంకో ఆఫీసులో ఉండవా..

మిగతా..2లో




## ఉద్యోగ సంఘాలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..!

అమరావతి : ఏపీలో కూటమి సర్కార్ ఉద్యోగ సంఘాలకు గుడ్ న్యూస్ చెప్పింది. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వంతో అంటకాగారని విమర్శలు ఎదుర్కుంటున్నప్పటికీ వారికి ఓ విషయంలో మాత్రం ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నిబంధనల ప్రకారం వారికి ఆ విషయంలో ఊరటనిస్తూ ఇవాళ మెమో విడుదల చేసింది. దీంతో ప్రభుత్వ గుర్తింపు కలిగిన అన్ని ఉద్యోగ సంఘాలకు ఈ ఈ మేరకు ఊరట లభించబోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వం తాజాగా ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్ లకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇందులో రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఆగస్టు 19 నుంచి 31 వరకూ సడలిస్తున్నట్లు పేర్కొంది.



## ఒకే వేదికపైకి చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. ఈ నెలలోనే!



## ఏడుగురు వైసీపీ ఎమ్మెల్యేల తిరుగుబాటు!

విజయవాడ : వైసీపీ ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవలి ఎన్నికలలో అవమానకర ఓటమి తరువాత ఏదో మేరకు వైసీపీలో ఆనందం నింపే వార్త ఇది. అయితే ఆ ఆనందం వైసీపీ అధినేతకు మిగిలేటట్లు




## ఏపీలో భారీగా బదిలీలు: కొందరికి నో పోస్టింగ్..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. మున్సిపాలిటీల్లో భారీ బదిలీలను చేపట్టింది.


## యుద్ధక్షేత్రంలో సమస్యలకు పరిష్కారం లభించదు

# పోలండ్‌లో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ప్రధాని మోడీ ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ..సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు."ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. మిగతా..2లో

## జైల్లో కవితను కలిసిన హరీశ్ రావు, రవిచంద్ర



ఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఆ పార్టీ నేతలు హరీశ్ రావు, వద్దిరాజు రవిచంద్ర కలిశారు. కాగా, కవిత జ్వరంతో బాధపడుతున్నారు. జైలు అధికారులు నిన్న ఆమెకు ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స అందించారు. ఈ నెల 27న కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. మద్యం పాలసీ కేసులో ఐదు నెలల క్రితం అరెస్టైన కవిత నాటి నుంచి జైల్లోనే ఉంటున్నారు. పలుమార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ... బెయిల్ రాలేదు.

## చంద్రబాబు ప్రెస్ మీట్ బాధను కలిగించింది

- అచ్యుతాపురం సెజ్ ప్రమాద బాధితులను పరామర్శించిన జగన్
- ప్రమాదం పగలు జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శ
- పరిహారం ఇవ్వకపోతే ధర్నా చేస్తానని హెచ్చరిక



అమరావతి: అచ్యుతాపురం సెజ్ లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. ఈ ఉదయం అనకాపల్లికి వెళ్లిన జగన్... ఉషా ప్రైమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో మాట్లాడారు. వాళ్ల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం మీడియాతో జగన్ మాట్లాడుతూ... అచ్యుతాపురం ఘటన బాధాకరమని చెప్పారు. ఫార్మా కంపెనీలో పట్టపగలు ప్రమాదం జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కార్మికశాఖ మంత్రి దగ్గర కూడా వివరాలు లేవని అన్నారు. ప్రమాదంలో ఎంత మంది చనిపోయారో తెలియదని చెప్పారు. బాధితులకు, మృతుల కుటుంబాలకు పరిహారాన్ని వెంటనే ఇవ్వాలని జగన్ డిమాండ్ చేశారు. పరిహారం ఇవ్వకపోతే తానే వచ్చి స్వయంగా ధర్నా చేస్తానని హెచ్చరించారు. బాధితులకు తాను అండగా ఉంటానని చెప్పారు. సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్ తనకు బాధను కలిగించిందని జగన్ అన్నారు. ఇష్యూని డైవర్ట్ చేయడానికి చంద్రబాబు ప్రయత్నించారని విమర్శించారు. పరిశ్రమలపై ప్రభుత్వం పర్యవేక్షణ చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని చెప్పారు. వీరి దృష్టి మొత్తం రెడ్ బుక్ పైనే ఉందని అన్నారు. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికే ఈ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు.

# ఒకే వేదికపైకి చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. ఈ నెలలోనే!

హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరోసారి ఒకేచోట కలవనున్నారు. ఆగస్ట్ నెలలోనే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే వేదికపై కనిపించే అవకాశం ఉంది. ఆగస్ట్ 25వ తేదీన శాంతి సరోవర్ 20వ వార్షికోత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొననున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇద్దరు ముఖ్యమంత్రులకు ఆహ్వానాలు అందించనున్నట్లు తెలుస్తోంది. ఆహ్వానం మేరకు వీరిద్దరూ ఈ నెల 25న జరిగే శాంతి సరోవర్ వార్షికోత్సవానికి హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆగస్ట్ 25వ తేదీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జులై నెలలోనే భేటీ అయ్యారు. విభజన సమస్యలపై పరిష్కారం కోసం గత నెలలో ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య భేటీ జరిగింది.విభజన సమస్యలపై చర్చిద్దామని ఏపీ సీఎం చంద్రబాబు ప్రతిపాదించడం.. అందుకే రేవంత్ రెడ్డి అంగీకరించడంతో వీరిద్దరి మధ్య భేటీ జరిగింది. జులై ఆరో తేదీన హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా జరిగిన ఈ భేటీలో రెండు రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. విభజన సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారం కమిటీలు వేయాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులతో ఒక కమిటీని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయిలో మరో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవాలని రెండు ప్రభుత్వాలు నిర్ణయించాయి. అయితే జులై ఆరో తేదీ భేటీ తర్వాత దీనిపై ముందడుగు పడిన దాఖలాలు కనిపించలేదు.ఆ తర్వాత కూడా హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రపంచ కమ్మ మహా సభలకు ఇరువురు నేతలూ హాజరవుతారనే ప్రచారం జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు రాలేదు. తాజాగా ఆగస్ట్ 25వ తేదీ జరిగే శాంతి సరోవర్ 20వ వార్షికోత్సవానికి బ్రహ్మకుమారీలు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానం పంపనున్నట్లు తెలిసింది. మరి ఈ ఆహ్వానాన్ని మన్నించి.. ఇద్దరు ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతారా అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ హాజరై.. రెండు రాష్ట్రాల మధ్య ఆగిన ప్రక్రియను తిరిగి ప్రారంభిస్తారా అనేది చూడాలి మరి.

## ఏడుగురు వైసీపీ ఎమ్మెల్యేల తిరుగుబాటు!

మొదటి పేజి తరువాయి

కనిపించడం లేదు. ఏకంగా ఏడుగురు ఎమ్మెల్యేలు జగన్ పై తిరుగుబావుటా ఎగురవేయడానికి రెడీ అయిపోయారు. జగన్ పిలుపునకు కూడా వారు స్పందించడం లేదంటున్నారు.ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మీడియాతో మాట్లాడిన బొత్స కూడా ఎమ్మెల్యేల తిరుగుబాటుపై అడిగిన ప్రశ్నకు ఔననీ అనకుండా, కాదనీ ఖండించకుండా సమాధానం ఇచ్చారు. రాజకీయాలలో ఏదైనా జరగొచ్చు. ఏం జరుగుతుందో ముందే చెప్పేయడానికి తానేమీ జ్యోతిష్కుడిని బదులివ్వడం ద్వారా ఎమ్మెల్యేల తిరుగుబాటు వార్తలు అవాస్తవాలు కాదని చెప్పకనే చెప్పేశారు. ఆ ఏడుగురూ ఎవరన్నది వెంటనే తెలియరాలేదు. అయితే పార్టీలో రోజురోజుకూ పెరుగుతున్న ఫ్రస్ట్రేషన్, జగన్ తాడేపల్లిలో పార్టీ నేతలు, శ్రేణులకు అందుబాటులో ఉండకుండా తరచూ బెంగళూరు చెక్కేస్తుండటంతో అసంతృప్తికి లోనైన ఎమ్మెల్యేలు జగన్ కు ఝలక్ ఇచ్చేందుకే రెడీ అయ్యారని అంటున్నారు.పార్టీకి రాజీనామా చేసే కంటే జగన్ పై తిరుగుబావుటా ఎగురవేసి అసెంబ్లీకి హాజరు కావాలని వారు భావిస్తున్నారు. వేరే పార్టీలోకి వెళ్లే కంటే జగన్ ను ధిక్కరించి అసెంబ్లీకి వెళ్లడమే మేలని వారు బావిస్తున్నారు. అయితే జగన్ పార్టీని, పార్టీ భవిష్యత్ ను పట్టించుకోకుండా కేవలం తనకు విపక్ష నేత హోదా ఇవ్వలేదన్న కారణంతో అసెంబ్లీకి గైర్హాజరు కావడం, ఎమ్మెల్యేలనూ వెళ్లొదన్ని ఆంక్షలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ వారీ నిర్ణయానికి వచ్చి ఉంటారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## సీఎం రేవంత్‌తో మందకృష్ణ మాదిగ భేటీ : సీఎం ట్వీట్

మొదటి పేజి తరువాయి

కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతరావు, మోత్కుపల్లి నర్సింహులు, పసునూరి దయాకర్ తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా వారు సీఎం రేవంత్‌తో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరారు. 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఎస్సీ వర్గీకరణ కోసం తీర్మానం జరిగితే అన్ని పార్టీలు మద్దతిచ్చాయని ఈసందర్భంగా సీఎం రేవంత్‌కు మందకృష్ణ మాదిగ గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కూడా దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని తెలిపారు.అంతకుముందు బుధవారం రోజు మీడియా సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ వర్గీకరణకు సపోర్టు చేసిన వారికి తన మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డికి గతంలో జరిగిన ఎన్నికల్లో మద్దతు ఇచ్చామని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు వల్లే తమకు మేలు జరిగిందని మందకృష్ణ మాదిగ చెప్పారు. ఇతర రాష్ట్రాల కంటే ముందే ఎస్సీ వర్గీకరణ ఆదేశాలను అమలు చేస్తామని చెప్పినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. చట్ట సభలకు వెళ్లి గొంతెత్తాలని ఎవరికైనా ఉంటుందన్న మందకృష్ణ.. తాను 2004, 2009, 2014 సంవత్సరాల్లో ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.“సీఎం రేవంత్ రెడ్డిని నేను కొంత నమ్మగలను..కానీ మల్లికార్జున ఖర్గేను నమ్మలేను. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్నది ఆయనే” అని మందకృష్ణ మాదిగ బుధవారం ఉదయం కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ ఉపకులాల రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సోనియా, రాహుల్ ఎందుకు స్వాగతించలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలపై ఈ వ్యాఖ్యలు చేసిన అనంతరం ఇవాళ ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన మందకృష్ణ మాదిగ భేటీ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

## సీఎం చంద్రబాబుకు వాలంటీర్ల భారీ షాక్?

మొదటి పేజి తరువాయి

జనసేన, బీజేపీ ఎన్నో హామిలిచ్చాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎన్నికల హామీల్లో ప్రధానమైన అంశం.. వాలంటీర్లకు వేతనం పెంపు. ప్రస్తుతం ఇస్తున్న రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంతవరకు ఆ హామీని అమలు చేయలేదు. ఇప్పటివరకు వారికిస్తున్న గౌరవ వేతనం రూ.5వేలు కూడా ఇవ్వలేదు. ప్రతినెలా పింఛన్లను వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ సిబ్బందితో ఇంటింటికీ అందజేస్తున్నారు.ఇప్పటివరకు ఓపిక పట్టిన వాలంటీర్లు ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వారంతా ఉద్యోగ భద్రతపై ఆందోళన చెందుతున్నారు. తమ ఉద్యోగాలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందా? అనే ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో తమకు వేతనం పెంచి ఇస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈనెల 27వ తేదీన ఏపీ మంత్రివర్గ సమావేశం జరగబోతోంది. ఆ సమావేశంలో వాలంటీర్ల విషయంలో ఒక నిర్ణయానికి రావాలని డిమాండ్ చేస్తున్నారు. విజయవాడలో ఈనెల 31వ తేదీన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నారు. పెరిగిన వేతనం రూ.10వేలతోపాటు పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు కూడా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యవర్గ సమావేశంలో ఉద్యమానికి విధివిధానాలు రూపొందించి దానిప్రకారం ముందుకు వెళ్లాలనే యోచనలో ఉన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాలంటీర్లను విజయవాడకు ఆహ్వానించి భారీ ర్యాలీ చేయాలనే యోచనలో ఉన్నారు. రాష్ట్ర కార్యవర్గ నాయకులు దీనిపై చర్చల్లో ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో వాలంటీర్లకు రూ.5వేల గౌరవ వేతనం అందేది. వైసీపీ కోసం కొందరు వాలంటీర్లు ఎన్నికల సమయంలో రాజీనామాలు చేశారు. వారిని మినహాయించి మిగతావారిని తీసుకోవాలనే యోచనలో ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం ఉంది.

## ఉద్యోగ సంఘాలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..!

మొదటి పేజి తరువాయి

ఎక్సైజ్ శాఖ మినహా 14 శాఖలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని అందులో తెలిపింది. ఎక్సైజ్ శాఖలో ఉద్యోగులకు మాత్రం సెప్టెంబర్ 5 నుంచి 15వ తేదీ వరకూ బదిలీలకు అవకాశం కల్పించారు. తొలి విడతలో భాగంగా ఈ నెలలో రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖ, గ్రామ, వార్డు సచివాలయాలు, పౌరసరఫరాలు, మైనింగ్, జియాలజీ, అన్ని శాఖల్లో ఇంజనీరింగ్ సిబ్బంది, దేవాదాయశాఖ, రవాణా శాఖ, ఈఎఫ్ఎస్ అంట్ టీ, పరిశ్రమలు, విద్యుత్, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, వాణిజ్య పన్నుల శాఖల్లో ఉద్యోగులకు బదిలీలు మొదలయ్యాయి. అయితే వీటిలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఉద్యోగ సంఘాల ఆఫీసు బేరర్లకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఉద్యోగుల సాధారణ బదిలీల నుంచి ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్లను మినహాయిస్తూ ప్రభుత్వం ఇవాళ మెమో విడుదల చేసింది. ఇందులో అన్ని శాఖల విభాగాధిపతులు ఆయా గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల నుంచి ఏడురకాల పత్రాలను తీసుకుని వీరికి బదిలీల నుంచి మినహాయింపు ఇవ్వొచ్చని పేర్కొంది. ఆయా గుర్తింపు పొందిన సంఘాల ఆఫీస్ బేరర్లు తమ గుర్తింపును నిరూపించుకునేలా ఈ పత్రాలను తమ శాఖల విభాగాధిపతులకు సమర్పిస్తే బదిలీల నుంచి మినహాయింపు ఉంటుంది.

## మీ అవసరం పార్టీకి ఎంతో ఉంది

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు మొత్తం డిజిటలైజేషన్ అయ్యింది కదా. ఏదో ఒక కారణంగా వైసీపీ సానుభూతిపరులపై కేసులు పెడుతున్నారు. తాడిపత్రిలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన వ్యక్తి వస్తే.. రాళ్లు, కర్రలతో దాడులు చేస్తున్నారు. భయాందోళనకు గురి చేస్తున్నారు. మళ్లీ వారే రివర్స్‌గా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు’ జగన్ ఆరోపించారు.‘ప్రస్తుత పరిస్థితుల్లో లాయర్ల అవసరం పార్టీకి చాలా ఉంది. పార్టీ కేడర్‌ను కాపాడుకోవడంలో మీ పాత్ర చాలా ఉంది. అందరం ఒకతాటి మీదకు వచ్చి పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. టీడీపీ చేసే అరాచకాలను కోర్టుల దృష్టికి తీసుకెళ్లాలి. జిల్లాల్లో లీగల్ సెల్ ఇంకా పటిష్టం కావాలి. ప్రతీ కార్యకర్తకు అండగా నిలవాలి. వారికి ఆపదల్లో తోడుగా ఉండాలి. గతంలో లాయర్ల సంక్షేమానికి 100 కోట్ల రూపాయలు కేటాయించాం. గతంలో ఏ ప్రభుత్వం లాయర్ల గురించి ఆలోచించలేదు. కేవలం మనవే తోడుగా ఉన్నాం’ అని జగన్ వ్యాఖ్యానించారు.అనంతరం ముస్లిం మైనారిటీ ప్రతినిధులతోను జగన్ భేటీ అయ్యారు. ప్రస్తుత ప్రభుత్వంలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని జగన్ వారికి సూచించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ సరిళిపైనా ఈ భేటీలో చర్చకు వచ్చినట్టు తెలిసింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పొరపాట్లను ముస్లిం, మైనారిటీ నేతలు జగన్‌కు వివరించారు.

# గ్రామ సభలు -ఇండియా రికార్డ్...

మొదటి పేజి తరువాయి




మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ గురువారం మంగళగిరిలోని ఆయన ప్రైవేట్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “దేశంలోనే పంచాయతీ వ్యవస్థను మొదలు పెట్టిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి మూడు దశాబ్దాలు దాటింది. రెండో తరం సంస్కరణలతో పంచాయతీల నలుదిశల విప్లవం మన రాష్ట్రం నుంచే ఇప్పుడు మొదలుపెడుతున్నాం. గత మూడు దశాబ్దాలుగా పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇస్తూ వచ్చారు. ఇప్పుడు మనం తీసుకొస్తున్న పంచాయతీ సంస్కరణల్లో భాగంగా మైనర్ పంచాయతీలకు రూ.10 వేలు, మేజర్ పంచాయతీలకు రూ.25 వేలు నిధులను పెంచి పంచాయతీలకు అండగా ఉంటామని భరోసాను ఇచ్చాం.పంచాయతీ సంస్కరణలు కొనసాగింపులో భాగంగా ఈ నెల 23వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తున్నాం. గ్రామసభ అంటే ఏదో తూతూ మంత్రంగా చేయడం కాకుండా పంచాయతీలోని వారంతా కలిసి కూర్చొని గ్రామాభివృద్ధి మీద నిర్ణయాలు తీసుకునేలా నిర్వహిస్తాం. మన గ్రామాలను మనమే పరిపాలించుకుందాం అనేలా వీటి నిర్వహణ ఉంటుంది. భారతదేశపు మూలాలు, జీవం పల్లెల్లోనే ఉంటుందని మహాత్మా గాంధీ చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర పంచాయతీలను స్వయంశక్తి పంచాయతీలుగా సాకారం చేసుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. పంచాయతీలకు ఉండే అధికారాలను గ్రామాల అభివృద్ధికి ఉపయేపడేలా చేసి... పూర్తి స్థాయిలో గ్రామాల ముఖ చిత్రం మార్చుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత ప్రభుత్వంలో 2019-2023 సంవత్సరం వరకు రూ.40,579 కోట్లు నిధులు వచ్చాయి. ఈ పనుల పూర్తిస్థాయి ఫలితాలు మాత్రం క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదు. గ్రామీణాభివృద్ధి కోసం ఈ నిధులను సక్రమంగా వాడి ఉంటే దాని ఫలాలు కనిపించేవి. కానీ గత ప్రభుత్వంలో ఈ నిధులను ఇష్టానుసారం ఖర్చు చేశారు. కరోనా సమయంలో ఈ నిధులను ఇష్టానికి వాడుకున్నారు. దీంతో పాటు గత ప్రభుత్వంలో పంచాయతీల ఆదాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. 2014-19 వరకు రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల ఆదాయం రూ.240 కోట్లు ఉంటే, 2019-23 సంవత్సరాల్లో ఆ ఆదాయం గణనీయంగా తగ్గి కేవలం రూ.170 కోట్లే వచ్చింది. క్షేత్రస్థాయిలో పంచాయతీల ఆదాయం తగ్గిపోవడానికి గత ప్రభుత్వ విధానాలే కారణం. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు సర్వ స్వతంత్రత తీసుకురావాలనే సంకల్పంతో పని చేస్తోంది. పంచాయతీలు వాటి కాళ్ల మీద అవే నిలబడి స్వయం సమృద్ధి సాధించేలా తయారు చేయాలనే పట్టుదలతో ఉన్నాం. పంచాయతీలకు సంబంధించిన విద్యుత్తును అవే ఉత్పత్తి చేసుకునేలా, వాటి ఆదాయం అవే సంపాదించుకునేలా తయారు చేస్తాం. రాష్ట్రాభివృద్ధిలోనే కాకుండా దేశాభివృద్ధిలోనూ రాష్ట్ర పంచాయతీలు కీలకంగా వ్యవహరించేలా తయారు చేస్తాం.రాష్ట్రంలోని గొప్పదనం ఏమిటంటే ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. కళలు, ఆహార పదార్థాల తయారీ, వస్త్రాల తయారీ, ఇతర కళాకృతుల తయారీ వంటి వాటికి మన గ్రామాలు ప్రత్యేకం. విశాఖపట్నం జిల్లాలో ఆనందపురంలో పూలు ప్రసిద్ధి. అరకులో అరకు కాఫీకు ప్రత్యేకత ఉంది. మంగళగిరి చీరలు, సత్యసాయి జిల్లాలో లేపాక్షి, బాపట్లలో వేటపాలెం గ్రామం, కృష్ణాజిల్లాలో చిలకలపూడి, కొండపల్లి హస్త కళలకి ప్రసిద్ధి. ఇలాంటివి అన్ని జిల్లాల్లో ఉన్నాయి. వాటి ప్రత్యేకతలను గ్రామ సభల్లో గుర్తించి, నిర్ణయించి వాటిని ప్రమోట్ చేయాలని భావిస్తున్నాం. తయారు చేసే విశిష్టమైన వస్తువులు, ఆహార పదార్థాలను ఎగుమతులు చేసి సంపద సృష్టించే మార్గాలను అన్వేషిస్తాం. గ్రామసభలకు యువత, మహిళలు విరివిగా పాల్గొవాలి. పంచాయతీల్లో మహిళలు ఎక్కువగా పాల్గొవాలని కోరుకుంటున్నాను. పంచాయతీల్లో చాలా భూమి నిరు పయోగంగా ఉంటోంది. దాన్ని క్రమ పద్ధతిలో వినియోగించుకోవాలి. స్వచ్ఛ భారత్ ను మరో మెట్టు ఎక్కించేలా గ్రామ పంచాయతీల్లో ఓ ప్రణాళిక ప్రకారం ఎక్కడా చెత్త లేకుండా క్లీన్, గ్రీన్ గ్రామాలుగా తయారు చేసేలా దృష్టిపెడుతున్నాం. డెన్మార్క్ అనే చిన్నదేశం నుంచి కలపను మన దేశం అధికంగా దిగుమతి చేసుకుంటోంది. రూ.6 వేల కోట్ల విలువైన కలపను ఏటా దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం విదేశీ మారక ద్రవ్యం కేవలం కలప కోసం ఇంత వెచ్చిస్తున్నాం. గ్రామ పంచాయతీలకు సంబంధించి వృథాగా ఉన్న స్థలంలో సామాజిక అడవి విభాగంలో కలపను పెంచాలని భావిస్తున్నాం. దీని ద్వారా పంచాయతీల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. నరేగా పనులను అటవీ శాఖకు అనసంధానం ఉంది. మూగ జీవాలకు నీటి వసతి కల్పించేలా గుంతలను తవ్వడం వంటి వాటికి ఉపయోగిస్తాం. గ్రామాల్లో ఎకో టూరిజం అభివృద్ధి చేసే ఆలోచన చేస్తున్నాం. ముఖ్యంగా గ్రామాలకు వెళ్లి అక్కడున్న ప్రత్యేకతలను తిలకించేలా పర్యాటకులను ప్రొత్సహిస్తాం.గత ప్రభుత్వంలో జల్ జీవన్ మిషన్ పనులు, ఉపాధి పనుల్లో చాలా అవకతవకలు జరిగాయి. జల్ జీవన్ మిషన్ పథకం పనులకు పైపు లైన్లు వేసి వదిలేశారు. వాటికి కనెక్షన్ ఇవ్వలేదు. మరోపక్క పైపులైన్ల కోసం తవ్విన పనులు ఉపాధి హామీ పథకంలో చేశారు. అసలు ఏ పనులు దేనికి చేశారో గ్రామ సర్పంచులకు తెలియదు. మస్తర్ బుక్ లో సంతకాలు పెట్టించుకోవడం తప్పితే, సర్పంచులకు ఏ పనులు ఎక్కడ చేశారన్న వివరాలు చెప్పలేదు. దీనిలో బోలెడు అవకతవకలు జరిగాయి. నిధుల దుర్వినియోగం దారుణంగా జరిగింది. గత ప్రభుత్వ హయాంలో పనులను పర్యవేక్షించాల్సిన, నిధుల దుర్వినియోగం అరికట్టాల్సిన సామాజిక తనిఖీ విభాగం సక్రమంగా పని చేయలేదు. సామాజిక తనిఖీ విభాగానికి కూడా పోలీస్ అధికారిని హెడ్ గా పెట్టాలని ఆలోచిస్తున్నాం. దీనిపై అన్ని విధాలా ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. గత ప్రభుత్వంలో సోషల్ ఆడిట్ విభాగం బాధ్యుడిని తప్పించాము. రకరకాల అభియోగాలు వచ్చిన అధికారులను పక్కన పెట్టాం. నిఘా విభాగంపై నిఘా పెట్టాల్సి వచ్చింది. పంచాయతీల్లో సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులు ఉండాలి. దాన్ని ప్రతి పంచాయతీల్లో అందరికీ కనిపించేలా ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉండిపోయిన రూ.2 వేల కోట్ల నిధులను కూటమి ప్రభుత్వంలో విడుదల చేశాం. మెటీరియల్ కంపోనెంట్ గ్రాంట్ ను త్వరలోనే ఇస్తాం.నీటి కోసం గ్రామాల్లో బోర్లు హద్దులు దాటి వేస్తున్నారు. దీనివల్ల ఫ్లోరైడ్ ఎక్కువగా పడుతోంది. భూమి పొరలను దాటి నీటి కోసం లోతులకు వెళ్తున్న కొద్దీ ఫ్లోరైడ్ వస్తోంది. నీటిని పునర్వినియోగంపై దృష్టి సారించాలి. అప్పుడే భూగర్భ జలాలు పెరుగుతాయి. తక్కువ దూరంలోనే నీళ్లు లభిస్తాయి. ప్రస్తుతం గ్రామాల్లో పల్స్ సర్వే చేస్తున్నాం. పంచాయతీల్లో నీటి పరిస్థితిపై 16 అంశాలతో సర్వే నిర్వహిస్తున్నాం. 22 లక్షల ఇళ్లలో సర్వే పూర్తి అయింది. ఇది రాష్ట్రం మొత్తం మీద పూర్తయితే అన్ని పంచాయతీల్లో ఉన్న వాటర్ సోర్సు మీద ఓ స్పష్టత వస్తుంది. అప్పుడు ఓ ప్రణాళిక ప్రకారం నీటి సమస్యను తీర్చేందుకు ముందుకు వెళ్తాం.అచ్యుతాపురం ఎసెన్షియా సంస్థలో జరిగిన ప్రమాదం దురదృష్టకరం. వరుసగా పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎసెన్షియా ఫ్యాక్టరీలో రక్షణ చర్యలు చేపట్టడంలో ఆ పరిశ్రమలకు చెందిన ఇద్దరు యజమానుల మధ్య ఉన్న వ్యక్తిగత గొడవలు కూడా ఓ కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. ఫ్యాక్టరీల్లో సేఫ్టీ ఆడిట్ చేయడం మీద దృష్టి పెడతాం. సేఫ్టీ ఆడిట్ అంటే పారిశ్రామికవేత్తలు భయపడే పరిస్థితి ఉంది. అందుకే పారిశ్రామికవేత్తలతో ఒకసారి కూర్చొని మాట్లాడదామని, తీసుకుంటున్న రక్షణ చర్యలు వివరించాలని కోరుతాను. ఇప్పటికే హిందూస్తాన్ షిపింగ్ యార్డు వారితో ఒకసారి మాట్లాడాను. మీరు తీసుకుంటున్న రక్షణ చర్యలు చెప్పాలని కోరితే, వారు బాగానే తీసుకుంటున్నాం అని చెబుతున్నారు కానీ పూర్తి భద్రత ఇవ్వాలనేది ప్రాథమిక బాధ్యత. సేఫ్టీ ఆడిట్ ను కఠినంగా అమలు చేస్తే పారిశ్రామికవేత్తలు భయపడతారని, వారు ముందుకు రారని చెబుతున్నారు. అయితే పరిశ్రమలు కచ్చితంగా అక్కడి పనిచేసే వారికి కనీస రక్షణ పెంచడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. పరిశ్రమల్లో రక్షణ అంశం మీద నేనే ప్రత్యేకంగా దృష్టి పెడతాను. ఈ నెల చివర్లో విశాఖపట్నంలో ప్రత్యేకంగా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తాను. ముఖ్యంగా విశాఖపట్నంలో రోజురోజుకీ కాలుష్యం పెరుగుతోంది. దీన్ని అరికట్టడంపై దృష్టి పెడతాం. పరిశ్రమల కాలుష్యం మీద నిరంతర నిఘా ఉండేలా, ప్రమాదాలను పూర్తిగా అరికట్టేలా శాశ్వత పరిష్కారం చూడాలి” అన్నారు.

# ఏపీలో భారీగా బదిలీలు: కొందరికి నో పోస్టింగ్..

మొదటి పేజి తరువాయి

మొత్తంగా 24 మంది మున్సిపల్ కమిషనర్లకు స్థానచలనం కల్పించింది. నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్ పీ బాలాజీ ప్రసాద్.. ఆమదాలవలసకు బదిలీ అయ్యారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శి పీ నల్లనయ్య విజయనగరానికి బదిలీ అయ్యారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మల్లయ్య నాయుడికి పోస్టింగ్ ఇవ్వలేదు. ఎంఏయూడీలో రిపోర్ట్ చేయాలంటూ ఆదేశించారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట జే సురేంద్ర.. నర్సీపట్నానికి బదిలీ అయ్యారు. అక్కడున్న కమిషనర్ పీ రవిబాబుకు పోస్టింగ్ ఇవ్వలేదు. భీమవరం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ శ్రీవిద్యను సామర్లకోటకు బదిలీ చేశారు. అక్కడున్న జే రామారావును మాతృసంస్థ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు పంపించారు. అమలాపురం మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-1గా మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో పని చేస్తోన్న కేవీవీఆర్ రాజును అపాయింట్ చేశారు. అక్కడున్న ఎస్ మనోహర్‌కు పోస్టింగ్ ఇవ్వలేదు. వినుకొండ మున్సిపాలిటీ అసిస్టెంట్ డైటరెక్టర్ టీఎల్‌పీఎస్ఎస్ కృష్ణవేణిని నిడదవోలుకు బదిలీ చేశారు. అక్కడున్న టీ రామ్‌భూపాల్ రెడ్డికి పోస్టింగ్ ఇవ్వలేదు. ఆదోని మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డిని భీమవరానికి బదిలీ చేశారు. అక్కడున్న ఎం శ్యామలను ఆమె మాతృసంస్థ పంచాయతీ రాజ్- గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు పంపించారు. వెయిటింగ్‌లో ఉన్న ఏ భానుప్రతాప్‌ను ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించారు.మాచర్ల మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణ బాబు నందిగామకు బదిలీ అయ్యారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎల్ చంద్రశేఖర్ రెడ్డిని పొదిలికి బదిలీ చేశారు. అలాగే- బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కమిషనర్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను అప్పగించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పొన్నూరుకు బదిలీ అయ్యారు. అక్కడున్న సీఎంఏ నయీం అహ్మద్‌కు పోస్టింగ్ ఇవ్వలేదు. శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పొన్నూరుకు బదిలీ అయ్యారు. అక్కడున్న సీఎంఏ నయీం అహ్మద్‌కు పోస్టింగ్ ఇవ్వలేదు. చిత్తూరు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కే చెన్నయ్యకు గురజాల కమిషనర్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను అప్పగించారు. అక్కడున్న ఏ మోహన శ్రీనివాసరావును హిందూపురం మున్సిపాలిటీ మేనేజర్‌గా రీప్యాట్రియేట్ చేశారు. సత్తెనపల్లి రెవెన్యూ ఆఫీసర్ ఎంవీ అప్పారావుకు దాచేపల్లి కమిషనర్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను అప్పగించారు. అక్కడున్న డీవీఎస్ నారాయణరావును విజయవాడ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా రీప్యాట్రియేట్ చేశారు. పిడుగురాళ్ల రెవెన్యూ ఆఫీసర్ పీ శ్రీధర్‌ను అక్కడే మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. అక్కడున్న బీఎస్ గిరి కుమార్‌కు పోస్టింగ్ ఇవ్వలేదు. విజయవాడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం సుభాష్ చంద్రబోస్‌ను వినుకొండ కమిషనర్ బదిలీ చేశారు. నర్సాపురం మున్సిపల్ కమిషనర్ కే వెంకటేశ్వరరావును ఒంగోలుకు బదిలీ చేశారు. అక్కడున్న ఎం జశ్వంత్ రావుకు పోస్టింగ్ ఇవ్వలేదు. మాచర్ల మున్సిపల్ కమిషనర్ డీ వెంకట దాస్ గిద్దలూరుకు బదిలీ అయ్యారు. తెనాలి అసిస్టెంట్ కమిషనర్ కే అనూష.. కందుకూరుకు బదిలీ అయ్యారు. అక్కడున్న కేవీ కృష్ణారెడ్డిని కడప మున్సిపల్ కార్పొరేషన్‌కు రీప్యాట్రియేట్ చేశారు. ముమ్మడివరం కమిషనర్ కే వెంకట్రామిరెడ్డి ఆళ్లగడ్డకు బదిలీ అయ్యారు. అక్కడున్న ఏవీ రమేష్ బాబు కర్నూలుకు రీప్యాట్రియేట్ అయ్యారు. విజయవాడ జోనల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ తాడిపత్రికి బదిలీ అయ్యారు. అక్కడున్న ఎం రామ్మోహన్ రావుకు పోస్టింగ్ ఇవ్వలేదు. కర్నూలు జిల్లా గూడూరు మున్సిపల్ కమిషనర్ వీ దివాకర్ రెడ్డి రాయదుర్గానికి బదిలీ అయ్యారు. అక్కడున్న పీ కిశోర్‌ను కడపకు రీప్యాట్రియేట్ చేశారు. బద్వేలు మున్సిపల్ కమిషనర్ ఎస్ వంశీకృష్ణ భార్గవ.. కల్యాణదుర్గానికి బదిలీ అయ్యారు. అక్కడున్న బీవీ నర్సారెడ్డి పోస్టింగ్ ఇవ్వలేదు. చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిపాలనాధికారి వీవీ నరసింహారెడ్డిని బద్వేలుకు బదిలీ చేశారు. అక్కడున్న ఎం కృష్ణకు పోస్టింగ్ ఇవ్వలేదు. తాడేపల్లిగూడెం అసిస్టెంట్ కమిషనర్ ఎం గోపాలరావును పెడనకు బదిలీ చేశారు. అక్కడున్న బీ వెంకటరామయ్యకు పోస్టింగ్ ఇవ్వలేదు.

## వాదనలు చేయొద్దు..."సుప్రీం’ఆగ్రహం

మొదటి పేజి తరువాయి



సోషల్ మీడియాను వాడుకోవద్దు. ఇప్పుడు పోస్టుమార్టం రిపోర్టు మా ముందే ఉంది.ఆ 151 అంటే ఏమిటో మాకు తెలుసు. మనం.. సోషల్ మీడియాలో వచ్చిన వాటిని వాడుకోవద్దు.వాటి ఆధారంగా కోర్టులో వాదనలు చేయొద్దు” అని స్పష్టం చేశారు.బాధితురాలి శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం లభ్యమైందని పలు సోషల్ మీడియా పోస్టులు, కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి.కాగా, కోల్ కతాలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యకు సంబంధించిన వదంతులు,కథనాలను ప్రజలు నమ్మవద్దని కోల్ కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్ కోరారు. ప్రస్తుతం దర్యాప్తును నిర్వహిస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను విశ్వసించాలని ప్రజలను కోరారు. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగిన విషయాన్ని దాచిపెట్టి ఆమె ఆత్మహత్య చేసుకుందని బాధితురాలి కుటుంబానికి పోలీసులు తెలియజేశారన్న వార్త కూడా అబద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఆమె శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం లభించిందన్నది కూడా తప్పుడు కథనం అన్నారు.ఈ కేసుపై సామాజిక మాధ్యమాల్లో అనేక ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మహిళా వైద్యురాలి అసహజ మరణాన్ని నమోదు చేయడంలో కోల్ కతా పోలీసులు జాప్యం చేయడం చాలా బాధాకరమని సుప్రీంకోర్టు గురువారం వ్యాఖ్యానించింది. ఎందుకు జాప్యం జరిగిందో తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అలాగే, ట్రైనీ డాక్టర్ పై హత్యాచారానికి నిరసన తెలుపుతున్న వైద్యులను తిరిగి విధుల్లోకి వెళ్లాలని ఆదేశించింది. వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని హామీ ఇచ్చింది. ఆగస్టు 9న సాయంత్రం 6.10 గంటల నుంచి 7.10 గంటల మధ్య, ట్రైనీ డాక్టర్ మృతిని అసహజ మరణంగా పేర్కొంటూ, కేసు నమోదు చేయడానికి ముందే పోస్టుమార్టం నిర్వహించడం చాలా ఆశ్చర్యకరంగా ఉందని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది.దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన కోల్ కతా డాక్టర్ అత్యాచారం-హత్యపై మొదటి ఎంట్రీ నమోదు చేసిన కోల్ కతా పోలీసు అధికారి తదుపరి విచారణకు కోర్టు ముందు హాజరై కచ్చితమైన ఎంట్రీ సమయాన్ని వెల్లడించాలని ఆదేశించింది. బాధితురాలి అంత్యక్రియలు పూర్తయిన తర్వాత రాత్రి 11.45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అత్యంత దిగ్భ్రాంతికరమైన వాస్తవమని సీబీఐ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు.

## యుద్ధక్షేత్రంలో సమస్యలకు పరిష్కారం లభించదు

# పోలండ్‌లో ప్రధాని మోడీ




రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోడీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం ‘ఛాన్సలరీ’లో ప్రధాని మోడీకి ఘనస్వాగతం లభించింది.’భారత్-పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి.వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది” అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ..”చివరకు,45ఏళ్ల అనంతరం..భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది” అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆంద్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోడీ భేటీ కానున్నారు.ప్రధాని మోడీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం,ఇండో-పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

# రాజానగరంలో రసాభాసగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామసభ



రాజానగరం, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ సభలు రాజానగరంలో రసాభాసగా జరిగింది. జనసేన, బిజెపి, మహిళలలు అరుపులు కేకలు మధ్య ముగిసింది. గ్రామంలో సాయిబాబా గుడి ప్రక్కన జగనన్న కాలనీలో విద్యుత్ సమస్యపై కాలనీలో నివాసం ఉంటున్న మహిళలకు జనసేన వీరమహిళలకు వివాదం మెదలైంది. విద్యుత్ ఇవ్వాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఇల్లు పట్టాలు ఇచ్చేముందు విద్యుత్ ఏర్పాటు చేయడం గత ప్రభుత్వంలో ఉన్నవారికి తెలియలేదా అని ప్రశ్నించారు. ఇలా ఒకరిపై మరోకరు అరుపులు, కేకలు వేసుకున్నారు. అనంతరం పోలీసులు వచ్చి నాయకులను సర్ది చెప్పన తర్వాత సభ కొనసాగింది.

# సదాస్మరణీయుడు టంగుటూరి ప్రకాశం

## చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జెసి చిన్న రాముడు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : సంఘ సంస్కర్త , న్యాయనిపుణుడు, రాజకీయ నాయకుడు, మద్రాసు ప్రెసిడెన్సీకి ప్రధాన మంత్రిగా పనిచేసిన వలసవాద వ్యతిరేక జాతీయ వాది టంగుటూరి ప్రకాశం పంతులు మనందరికీ సదా స్మరణీయుడు అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లో టంగుటూరి ప్రకాశం జయంతి వేడుకలు సందర్భంగా టంగుటూరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సముపార్జన, బ్రిటిష్ వారికి ధైర్యంగా గుండె చూపుని ధీరోదాత్తుడు నుంచి నేటి యువత స్ఫూర్తి పొందాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజీనా అధికారి జి నరసింహులు, కలక్టరేట్ సూపరింటెంట్లు ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పరిజ్ఞానం అవసరం...

## డిగ్రీ కాలేజ్ లో అంతర్జాతీయ సదస్సు...



మండపేట, (శుభోదయం న్యూస్) : ఆధునిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట ప్రభుత్వ కాలేజ్ లో గురువారం స్మార్ట్ మెటీరియల్స్ అడ్వాన్స్డ్ అప్లికేషన్ అనే అంశం పై అంతర్జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కె.వి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. విశిష్ట అతిధులు జ్యోతి ప్రజ్వలన చేశారు. దక్షిణ కొరియా నుంచి వచ్చిన ప్రొఫెసర్ కె.నవీన్ కూమార్, డాక్టర్ ఎ.బార్గవ్ లు మాట్లాడుతూ ఆధునిక కాలం లో స్మార్ట్ మెటీరియల్ అవశ్యకత ను వివరించారు. తిరుచునాపల్లి ఎన్ ఐ టి నుండి విచ్చేసిన ప్రొఫెసర్ హేమలత నానో మెటీరియల్స్ - పాలిమార్ అంశం వివరించారు. స్మార్ట్ మెటీరియల్ అనే అంశం పై న్యూఢిల్లీ నుండి వచ్చిన డాక్టర్ బిపిన్ కూమార్, తిరుపతికి చెందిన డాక్టర్ పి.విష్ణు ప్రశాంత్ లు వివరణాత్మకంగా సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేశవిదేశాల నుండి పరిశోధన వ్యాసాలు సుమారుగా వందకు పైగా వచ్చినట్లు కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాలేజ్ అధ్యాపకుల విద్యార్థులు వివిధ కాలేజ్ లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో "నో వెహికల్ డే" బేఖాతరు

## -కార్లు బైకులతో కళాశాల ప్రాంగణంలో రైడ్, స్టంట్లు

## -పట్టించుకోని ప్రిన్సిపల్, సిబ్బంది



రాజమహేంద్రవరం, శుభోదయం న్యూస్ : స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ప్రతినెలలో వచ్చే 2, 4వ శుక్రవారం రోజుల్లో కళాశాల ప్రాంగణంలో ఎటువంటి ఇంధన వాహనాలు (నో వెహికల్ డే) కళాశాల ప్రాంగణంలోకి అనుమతించబడవని, ప్రైవేటు వ్యక్తుల వాహనాలు, కళాశాల ఉద్యోగులు, విద్యార్థుల వాహనాలు సైతం కళాశాల కాంపౌండ్ అవతల పార్కింగ్ ఏరియాలలో నిలుదల చేసి కళాశాల ప్రాంగణంలోకి రావాలని, ఈ ఆంక్షలు అతిక్రమించరాదని కళాశాల ప్రిన్సిపాల్ కె. రామచంద్రరావు గతంలో పేర్కొన్నారు. ఈ విషయమై తెలుగు రచయిత, అవధాని, ఉపన్యాసకుడు గరికపాటి నరసింహారావు కూడా ఈ కళాశాలకు వచ్చి కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని కూడా అభినందనలు తెలిపారు. రాను రాను ఈ ఆంక్షలు కేవలం విద్యార్థులు, సిబ్బందికే పరిమితమైందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈనెల 24,25 తేదీల్లో వాహన ఆటో ఎక్స్పో నిర్వహించుకునేందుకు కళాశాల ప్రాంగణంలో అనుమతి పొందిన నిర్వాహకులు ఈ ఆంక్షలు బేఖాతరు చేస్తూ ఈరోజు 23న (శుక్రవారం) కళాశాల ప్రాంగణంలో బైకులు, కార్లతో రైడ్, స్టంట్లు చేయడాన్ని పలువూరు తీవ్రంగా విమర్శించారు. కళాశాల యాజమాన్యం ఆటో ఎక్స్పో నిర్వహించుకునే నిర్వాహకులకు ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడం వల్లే వారు ఈ అంశాలను ఉల్లంఘించినట్లు తెలుస్తుంది. విద్యార్థులు మరియు స్థానికులు ఈ వ్యవహారం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపల్ ఆటో ఎక్స్పో నిర్వహిస్తున్న వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాలి.

# ఘనంగా కాటా కోటేశ్వరం గ్రామ సభ

## సంవత్సరంలో నాలుగు గ్రామ సభలు

## మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి



నిడదవోలు, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆలోచన తో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనతి కాలములోనే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిణమిల్లాలని ఆలోచనతో ఇప్పటికే ఉన్నటువంటి గ్రామ సభలను పునరుద్ధరణచేసి గ్రామ సమస్యలను తెలుసుకొని వారి ఆలోచనలతో సత్వర పరిష్కార దిశగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించుకునేందుకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం నిడదవోలు మండలం కాటా కోటేశ్వరం గ్రామంలో గ్రామ సభకు మంత్రి కందులు దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తొలుత బ్రిటిష్ వారి తుపాకికి గుండెను ఎదురుగా నిలబెట్టి ధైర్యం ఉంటే కాల్చుకోవాలి చాతిని చూపించిన సాహసోపేతమైన నాయకుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి సేవలందించిన ఆంధ్రకేసరి టంగుటూరి వీరేశం పంతులను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగిందని ఇది మన కర్తవ్యమని పేర్కొన్నారు. 1973-74 రాజ్యాంగ సవరణలో గ్రామ, పట్టణ, నగరాలకు అభివృద్ధి చెందెందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని స్పష్టంగా లెక్కించబడిందన్నారు.గ్రామానికి అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడంలో స్వయంగా గ్రామస్తులే తెలియజేయడం వలన గ్రామానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల రూపకల్పనకు గ్రామ సభలో నిర్ణయం తీసుకోవాల్సిన జరుగుతుందని



ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అధికారులు అనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చిన ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సమస్యలను పరిష్కరించే దిశగా గ్రామ సభలు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. గ్రామసభల్లో గ్రామ సమస్యలను క్షేత్రస్థాయిలోని స్థానిక గ్రామ ప్రజలు నిర్ణయించగా, ప్రభుత్వం అమలు చేసే దిశగా చర్యలు ఏర్పడుతుందన్నారు. గ్రామ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి అమలు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. నిడదవోలు మండలం కాటకోటేశ్వరం గ్రామంతో పాటు రాష్ట్రంలోని గ్రామాల్లో గ్రామ సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని మంత్రి పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గం అభివృద్ధికి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రు. 11 కోట్ల నిధులు రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. కాట కోటీశ్వరం గ్రామంలో సుమారు రు. 25 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాలు అభివృద్ధికి ప్రభుత్వ మంజూరు చేసిన కార్యక్రమాలకి ప్రజల భాగస్వామ్యం తోడైతే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లతో పాటు డ్రైనేజీ వ్యవస్థ కచ్చితంగా ఉంటే ఆ రహదారి ఎక్కువ కాలం మన్నుతుందని ఆ దిశగా డ్రైనేజీ వ్యవస్థను ప్రతిష్ట పరిచేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సంవత్సరానికి నాలుగు పర్యాయాలు గ్రామసభలను ఏర్పాటు చేసుకొని తద్వారా గ్రామ సభలు పరిష్కరించుకునేందుకు నిధులు సహకరించుకుందామన్నారు.గత ప్రభుత్వం రైతులకు ధాన్యానికి సంబంధించిన సొమ్మును చెల్లించకుండా విస్మరిస్తే నేడుకూటమి ప్రభుత్వం రైతులకు రు. 1600 కోట్లను చెల్లించిందని, పెన్షన్ పెంచడం, ధరల స్థిరికరణ వంటి అంశాలపై దృష్టి సారించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జనవరి 26 గణతంత్ర దినోత్సవ రోజున, మే 1 కార్మికుల దినోత్సవం రోజున, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున, అక్టోబరు 2 గాంధీ జయంతి రోజున నాలుగు గ్రామ సభలు నిర్వహించుకుని, గ్రామాలలో మౌలిక సదుపాయాలు, అవసరాలు, వనరులు, సమస్యలపై గ్రామస్థులతో కలిసి చేర్చేందుకు వేదికగా నిర్వహించుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గ్రామ ప్రజల హక్కులు బాధ్యతలు తెలుసుకునేందుకు చక్కటి వేదిక గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామ సభలు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకి తెలియాలి, ముఖ్యంగా గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసేలా అవగాహన కలుగ చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. మన గ్రామం అభివృద్ధి కోసం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, రహదారుల నిర్మాణం, త్రాగునీటి వ్యవస్థ, తదితర అంశాలపై చర్చించడానికి గ్రామ సేవలు నిర్వహించుకోవడం జరుగుతోందని తెలిపారు. గ్రామ సభకు అర్హత కలిగిన 10 శాతం మంది ప్రజలు గాని గ్రామంలోని 50 మంది వ్యక్తులు గాని గ్రామ సభ నిర్వహించిన అక్కడ గ్రామ సభ నిర్వహించిన అవకాశం ఉందన్నారు. ఈ టవల్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ వారికి ఇచ్చిన గొప్ప ఆలోచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించుకుంటున్నామని జిల్లాలో 300 గ్రామాల్లో గ్రామ చర్ల నిర్వహణకు ఏర్పాటు చేశామన్నారు. సంబంధిత గ్రామానికి చెందిన గ్రామ కార్యదర్శి కన్వీనర్ గా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ సభ నిర్వహణ కోసం మండల స్థాయి అధికారులను అధికారులుగా నియమించి పర్యవేక్షణ చేస్తున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.గ్రామ సభలో అంశాలను అమలు చేసేందుకు ప్రత్యేక అధికారాలు కలిగి ఉండడం వల్ల వాటికీ పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. ముఖ్యంగా ఐదు అంశాల ప్రాతిపాదికన ఈ సభలు నిర్వహణ చేపడుతున్నట్లు అందులో మొదటిది వ్యక్తిగత ప్రాధన్యత అంతా లేని సామాజిక దగ్గర పెన్షన్లు కొత్త ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ఎన్టీఆర్ భరోసా, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ, రేషన్ కార్డులు వంటి వాటికి అర్హులను గుర్తించడం పై చర్చించుకోవడం జరుగుతుందన్నారు. రెండో అంశంగా ఇంటికి సంబంధించిన తాగునీటి సమస్య, మురుగు పారుదల వ్యవస్థ, రహదారులు, గృహ సర్వే అంశాల పైన,మూడవ అంశంగా కమ్యూనిటీ అవసరాలైన పాఠశాల , అంగన్వాడి కేంద్రాల నిర్వహణ , ఆసుపత్రి సేవలు, సేవలు ఏదైనా సమస్య ఉంటే వాటిపై ఈ వేదిక ద్వారా చర్చించాలన్నారు.నాలుగో అంశంగా గ్రామం నుంచి ఇతర గ్రామాలకు, మండల ప్రధాన కార్య స్థానానికి లింకు రోడ్లు , పంట పొలాలకు సాగునీరు ప్రజలకు తాగునీరు అవసరాలు అంటే ఇతర అనుబంధం మౌలిక సదుపాయాల పై చర్చించాల్సి ఉంటుందన్నారు.గ్రామాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశలో ప్రకృతి వనరుల పరిరక్షణ , కోసం భూసార పరీక్షలు, సాగునీరు వ్యవస్థ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించాలన్నారు. వీటిని అనుసంధానం చేస్తూ గ్రామస్థాయిలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసేందుకు గ్రామ సభలు వేదిక నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషా రావు, సర్పంచ్ కొయ్యల వెంకటేశ్వర రావు, వైస్ సర్పంచ్ కొప్పిశెట్టి మంగరాజు, ఎంపీడీవో, పి.సామ్యూ ల్, ఏపీవో, సత్యనారాయణ, నాయ కులు,పోలిరెడ్డి వెంకటరత్నం, కస్తూరి సుబ్బారావు, బండారు రామం, మండల ప్రత్యేక అధికారి, ఏ. దుర్గేష్, పంచాయతీ కార్యదర్శి, బొంత మనోజ్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్, సోషల్ మీడియా నేరాలపై అవగాహన



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్, సోషల్ మీడియా నేరాలపై విద్యార్థులకు జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం సైబర్ క్రైమ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రాజమహేంద్రవరం శశి కళాశాలలో 280 మంది విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ వారు అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో వివిధ రకాలైన సైబర్ నేరాల గురించి, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహనపరిచారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడినట్లు అయితే వెంటనే 1930 కు ఫోన్ చేయడం గాని, %జుఎవతీఆతీఅవవ.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ లో గాని, సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా జిల్లా పోలీస్ కార్యాలయంలో గాని సంప్రదించాలని అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమం ఉమామహేశ్వరరావు( ఇన్స్పెక్టర్ సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్)జిల్లా సైబర్ క్రైమ్ టీం ఆధ్వర్యంలో అయ్యప్ప రెడ్డి( సబ్ ఇన్స్పెక్టర్), సురేష్( కానిస్టేబుల్),దుర్గా ప్రసాద్( కానిస్టేబుల్), మహేష్( కానిస్టేబుల్),అబ్దుల్ షౌకత్( కానిస్టేబుల్) వారు అవగాహన కల్పించినారు.

# తూర్పు గోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా

## టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు.....



రాజమహేంద్రవరం (శుభోదయం న్యూస్ ): జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్. ఆర్. రాజశేఖర్ రాజు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు....ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ( అడ్మిన్) టంగుటూరి ప్రకాశం పంతులు గారిని స్మరించుకుంటూ, వారి గురించి మాట్లాడుతూ...తన దేశం కోసం పోలీసు తుపాకీ 'గుండుకెదురుగా గుండెనిలిపి 'ఆంధ్రకేసరి'గా జేజేలు అందుకున్న ప్రకాశం పంతులు గారి సాహసం నేటి యువతకు స్ఫూర్తి కావాలన్నారు. నిర్భీతి, నిజాయితీ, నిబద్ధత, నిరుపేదల పట్ల పక్షపాతం వంటి సుగుణాలే వారిని ప్రజా జీవితంలో సింహంలా నిలబెట్టాయి అని, టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని దేశభక్తిని, త్యాగనిరతిని, సాహసోపేతమైన ప్రజా జీవితాన్ని స్మరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడిషన్ ఎస్పి (అడ్మిన్) శ్రీ ఎస్. ఆర్. రాజశేఖర్ రాజు , ఏవో డిపిఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులకు ఆదర్శనీయం టంగుటూరి ప్రకాశం...

## -కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి వేడుకలు




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు హాజరయ్యారు. తొలుత టంగుటూరి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ముళ్ళ మాధవ్, ప్రధాన కార్యదర్శి గద్దె సుధాకర్, సభ్యులు కే. వరప్రసాద్, పిడి విజయ్, వై విజయలక్ష్మి, వై బేబీ, వై మాలతీలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామచంద్రరావుమాట్లాడుతూ రాజమహేంద్రవరం పురపాలక సంఘం అధ్యక్షుడిగా మొదలుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి వరకు పనిచేసిన టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం నేటి విద్యార్థులకు ఆదర్శమన్నారు. సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా తన ప్రాణాలను ఎదురొడ్డి పోరాడిన వీరుడుగా వివరించారు. ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థిగా ఆయన ఈ కళాశాలకు అప్పట్లో సుమారు 50 ఎకరాల భూమిని కేటాయించడంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. అనేక హెూదాలలో ధనవంతుడిగా ఉన్న ఆయన కటిక పేదరికం కూడా చివరి దశలో అనుభవించారని చెప్పారు. ఏమీ ఆశించకుండా ఈ సమాజానికి ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేవఅన్నారు. ప్రతి ఏటా పూర్వ విద్యార్థుల సంఘం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు పేరిట ప్రతి సంవత్సరము పీజీసెట్ ర్యాంకర్స్ కి ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నామన్నారు. కళాశాల లోపల ఉన్న ప్రకాశం పంతులు విగ్రహాన్ని ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసి ఉత్సవాలు చేయాలని సదుద్దేశంతో ముందుకు సాగుతున్నమన్నారు. నిస్వార్ధంగా పనిచేసిన ప్రకాశం పంతులు ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కస్తూరి , విక్రం తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి యాప్ ను ప్రజలలోకి తీసుకెళ్లిన పర్ఫార్మర్లకు సత్కారం



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : తెలుగుదేశం పార్టీ  పిలుపుమేరకు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వర రావు,  చేతుల మీదుగా మన టీడీపీ యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ కంటెంట్ను ప్రజలకు విస్తృత స్థాయిలో షేర్ చేసి టాప్ పెర్ఫార్మర్గా నిలిచిన సెంట్రల్ నియోజకవర్గ వారియర్స్ గరిమెళ్ళ చిన్న,బుగత రవితేజ, పలగాని రాజశేఖర్,ఆరాధ్యుల మురళి, లకు నారా లోకేష్, సంతకం చేసినటువంటి ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగినది. యువగళం పాదయాత్ర మొదలు, గత ఎన్నికల్లో కూటమి అద్భుత విజయం సాధించే వరకు,  అనేక రకాలుగా పార్టీకి, నారా లోకేష్ అండగా నిలిచినటువంటి కార్యకర్తల ఋణం ఏమిచ్చినా తీర్చుకోలేనిది అని. నాటి వైసిపి ప్రభుత్వం ఎన్ని విధాలుగా కార్యకర్తలను కట్టడి చేయాలని చూసినా. చివరికి కేసులు పెట్టినా లెక్కచేయకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజల లోకి తీసుకుని వెళ్లిన వీరి స్ఫూర్తి పార్టీకి ఆదర్శం అని వీరి కృషిని ఇలాగే కొనసాగిస్తూ మన టీడీపీ యాప్ను మరింతగా ప్రజలకు చేరువ చేయాలని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్,  కోరుతున్నారు.తనను ఓడించారన్న కక్షతో రాష్ట్ర ఇమేజ్ను దెబ్బతీయడానికి జగన్ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టి, ప్రజలకు వాస్తవాలను తెలియజేయడంలో తెలుగుదేశం కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి అని,కార్యకర్తల నిబద్ధతను, కష్టాన్ని పార్టీ ఎప్పుడూ గుర్తించుకుని వారికి తగిన స్థానాన్ని కల్పిస్తునే ఉంటుంది అని బోండా ఉమ,  తెలియజేసారు.. కార్యక్రమంలో వీరితోపాటు మాజీ ఏ ఎమ్ సి డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్ పాల్గొన్నారు

# తెలుగుజాతి కీర్తి ఆంధ్రకేసరి



రెంటచింతల, (శుభోదయం న్యూస్): తెలుగువారి తెగువకు నిలువెత్తు నిదర్శనమైన ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగుజాతి కీర్తి పతాక అని వక్తలు కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు,ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు వారి 152 వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన రెంటచింతలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని  వక్తలు స్థానిక మెయిన్ రోడ్డు పక్కన గల ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో టంగుటూరి పాత్ర కీలకమని, తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన మహనీయుడు ప్రకాశం పంతులు అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడ్డ ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా  పనిచేసి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఆయన వేసిన పునాదులు విశేషమన్నారు. బ్రిటిష్ తుపాకీకి ఎదురొడ్డి నిలిచిన ధీశాలి ప్రకాశం పంతులు ఆంధ్రకేసరిగా రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడన్నారు. చిత్తశుద్ధి, విశ్వాసం, శౌర్యం, ధైర్యం వారసత్వంగా గల టంగుటూరి నిరాడంబరత,అంకురిత దేశభక్తి,త్యాగం తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పుల్లారెడ్డి, కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు,గాదె లూర్ధుమర్రెడ్డి, గుర్రం కోటయ్య , వలి తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామాలను మనమే పరిపాలించుకుందాం




కారంపూడి మండలం, ( శుభోదయం న్యూస్): కారంపూడి పట్టణం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాచర్ల శాసనసభ్యులు  శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి  గ్రామసభలో  మాట్లాడుతూ కారంపూడి మండలానికి ఒక కోటి 85 లక్షలు కేటాయించడం జరిగింది.  కారంపూడి పట్టణానికి 40 లక్షలు కేటాయించడం జరిగినది, రాబోయే ఐదు సంవత్సరాలలో ఎన్డీఏ  ప్రభుత్వం నుండి అనేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సీఎం నారా. చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి ఆశయం గ్రామసభల ద్వారా అందరూ కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధి పథంలో నడవాలని,ప్రజా సమస్యను నేరుగా పరిష్కరించడానికే ఈ గ్రామ సభలను ఈ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని,ప్రజల చెంతకే ప్రభుత్వం అన్న దిశగా ఈ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. ఈ గ్రామసభలో  కారంపూడి మండల మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ,బిజెపి పార్టీ మరియు మిత్రపక్ష నాయకులు, గ్రామ పెద్దలు, మండల అధికారులు, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లోకి తీసుకోవాలని మాజీ వాలంటీర్ల వినతి



రెంటచింతల, (శుభోదయం న్యూస్): తమను విధుల్లోకి తీసుకోవాలని ఎన్నికల సమయంలో రాజీనామాలు చేసిన పలువురు వాలంటీర్లు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహాలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ చాలీచాలని జీతమే అయినప్పటికీ చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించామని, ఇతర ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదని, తమను విధుల్లో తీసుకుంటే తమ కుటుంబాలు ప్రస్తుత ఇబ్బందుల నుండి గట్టెకుతాయని అభ్యర్థించారు. కొందరు నాయకులు, కార్యకర్తలు చెప్పిన మాటలతో తప్పని పరిస్థితుల్లో తాము రాజీనామా చేశామే తప్ప మనస్ఫూర్తిగా చేయలేదని పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా తమ కుటుంబ పోషణ కష్టతరంగా మారుతోందని కోవిడ్ సమయంలో వాలంటీర్లు అందించిన సేవలను  పరిగణనలోనికి తీసుకొని తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వాలంటీర్లు అందజేసిన వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపుతామని ఎంపీడీవో ఈ సందర్భంగా తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో కె. రాజు, షేక్ బాజీ, వి. అవినాష్ రెడ్డి, బి. మర్రెడ్డి తదితరులున్నారు.

# స్థానిక సంస్థలకు మళ్ళీ మంచి రోజులు

## గ్రామాలలో అభివృద్ధి

## వెలుగులు  సర్పంచ్ : చింతకాయల



అనకాపల్లి జిల్లా,  (శుభోదయం న్యూస్) :  అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ సచివాలయం వద్ద  జరిగిన గ్రామ సర్పంచ్  చింతకాయల సూజాత ముత్యాలు అధ్యక్షతన జరిగిన గ్రామ సభ ఉదయం 7 గంటల నుండి ప్రారంభించడం జరిగింది.గ్రామ  సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరైనారు, గ్రామ వార్డు మెంబరు లు, ఎంపిటీసి లు డ్వాక్రా గ్రూపులు ,అంగనవాడీ టీచర్లు ,సచివాలయం సిబ్బంది ,మరియు యవకులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ సభ ను జయప్రదం చేశారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ  అమల చేస్తూన్న మహాత్మ గాంధి  జాతీయ గ్రామీణ  ఉపాది హామీ నిధులు క్రింద ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధిలో గల ముత్యాలమ్మపాలెం దిబ్బపాలెం ,జాలారిపేట ,సమ్మంగిపాలెం గ్రామాలలో , వీది రోడ్డులు వీది కాలువలు ,రక్షిత  ప్రహరీ గోడలు,కమ్యూనిటీ టోయలెట్సు, అంగన్ వాడీ కేంద్రాలు , శ్మాశాన వాటిక లు,కమ్యూనిటీ హాల్ ,రక్షిత మంచినీటి కుళాయి లు  మొదలగు గ్రామ ప్రజలకు కావలసిన ప్రాదమిక మౌలిక సదుపాయాలు కల్పించాలని  గ్రామ ప్రజలు  గ్రామ సభ దృష్టి కి తీసుకురావడం జరిగింది.సుమారు ఈ గ్రామ సభ రాబోయే 5 సంవత్సరాలు  కాలంలో చేయవలసిన పనులు ప్రణాళిక తయారు చేయడం జరిగింది.పంచాయతీలో గల ముఖ్యమైన పనులు గుర్తించడం జరిగింది ప్రజలు నుండి స్వయంగా గ్రామ సర్పంచ్ అర్జిలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో  స్థానిక  సంస్థలకు రావలసిన నిధులు ,నవరత్నాలు పధకాలకి మరియు జగన్ తన సొంత పార్టీ  పధకాలకి మళ్ళించి వేయడం జరిగింది మళ్ళించి వేయడం వలన  గ్రామాల అభివృద్ధి కుంటి పడింది ,గ్రామ పంచాయతీ వ్యవస్థ నీర్వర్యమైపోంది,నేడు  ప్రజా ప్రభుత్వం లో  గ్రామా పంచాయితీ నిధులు  15 వ ఆర్థిక సంఘ నిధులు 990 కోట్ల రూపాయలు మరియు జల జీవన్ మిషన్  నిధులు 500 కోట్లు  గ్రామా పంచాయితీ ఎకౌంటులో జమ అయినందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గార్కి ,మరియు డిప్యూటీ సీఎం ,పంచాయతీ రాజ్ గ్రామీణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గార్కి ,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గార్కి ,అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ బాబు గార్కి  ముత్యాలమ్మపాలెం పంచాయతీ తరుపున ప్రత్యేక  ధన్యవాదాలు చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వంలో ,15 వ ఆర్థిక సంఘ నిధులు ,జల జీవన్ మిషన్ నిధులు ,ఉపాధి హామీ నిధులతో ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధిలో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లులు , సిమెంట్ కాలువలు ,శ్మాశాన వాటికలు ,మొదలగు  పనులు  త్వరలో చేపట్టి  గ్రామాన్ని ఒక మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తామని  ప్రజలకు హామీ ఇచ్చారు, ఇలాంటి అవకాశం ఇచ్చినందుకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు గార్కి ,గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో  మత్స్యకార నాయకులు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు ,చింతకాయల ముత్యాలు,ఎంపిటీసి అర్జిల్లి రవిదేవి ,మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,మాజీ కోఆపరేటివ్ డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు ,వైస్ ప్రెసిడెంట్ సూరాడ పెంటయ్య, బీజేపీ నాయకులు వాసుపల్లి సోము శేఖర్ , మత్స్యకార నాయకులు ,కోవిరి పెద్ద ముత్యాలు ,కోవిరి రాయుడు , చైర్మన్ లు , వాసుపల్లి నరేంద్ర ,అర్జిల్లి కృష్ణ ,చింతకాయల దేముడు, మత్స్యకార నాయకులు , మైలపల్లి బంగారు రాజు, వార్డు మెంబరు ఒలిశెట్టి పోల్లమ్మ ,సమ్మంగి సోమేశ్వరరావు ,ఒలిశెట్టి అప్పలరాజు, కణితి చినసోమేష్ ,సమ్మంగి అప్పలరాజు ,చింతకాయల మహేష్, కోవిరి నరేష్, అర్జిల్లి అప్పలరాజు ,స్పెషల్ అధికారి  మండల ఇంజనీరింగ్ అధికారి ,హారిని ,సచివాలయం సిబ్బంది ,సత్యనారాయణ ,దిలీప్ ,మోహన్ ,కృష్ణ , జూవేరి ,దుర్గా ,అంగనవాడీ సిబ్బంది ,డ్వాక్రా గ్రూపులు ,ఎ ఎన్ ఎం లు , తదుపరి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలను హరిస్తున్న ఫార్మా కంపెనీలు


## రాజకీయ రాబందులు కాంట్రాక్టర్లు అధికారులు... ప్రజల ప్రాణాలతో చెలగాటం...

## తరచుగా ప్రమాదాలు భద్రత లేని ఫార్మా కంపెనీలు

## పట్టించుకోని రామ్ కి ఇండస్ట్రీ




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో ( శుభోదయం న్యూస్): అచ్యుతాపురం ఏసేన్షియో ఫార్మాలో జరిగిన ఘోర ప్రమాదం మరువకముందే గురువారం రాత్రి పరవాడ జవహర్లాల్ ఫార్మాసిటీలో సెనర్జీన్ యాక్టివ్ ఇంగ్రిడియంట్స్ యూనిట్ 3  ఫార్మా కంపెనీలో రియాక్టర్ కొత్త బ్యాచ్ చార్జ్ చేస్తుండగా మ్యాన్ హోల్ నుంచి స్థిర విద్యుత్ పుట్టి ప్రమాదం సంభవించింది. రియాక్టర్ టెంపరేచర్ ఎక్కువ అవడంతో మాన్యువల్ వ్యాక్యూమ్ సరిగా లేకపోవడం వల్ల రియాక్టర్ రన్నింగ్ లో ఉన్న టప్పుడు ఒక్కసారిగా బ్యాచ్ వేయడం వల్ల మంటలు ఏర్పడ్డాయి. అయితే బి పి ఆర్ ప్రకారంగా బ్యాచ్ వెయ్యాలి. కానీ త్వరగా ఇంటికి వెళ్లి పోవాలని ఆలోచనలో




పడిపోయి వచ్చిన ఎంప్లాయ్ రిలేవరికి అప్పగించి వెళ్లిపోయిన కెమిస్ట్ షిఫ్ట్ లో ఉన్న కెమిస్ట్ కనీసం బిపిఆర్ చెక్ చేయకుండా అలాగే రియాక్టర్ ఎంత కండిషన్ లో ఉందని టెంపరేచర్ చూడకుండా కొత్త బ్యాచ్ వేశారు. ఆ ఇంటి లేషన్ ఎక్కువ అవడంతో పేలిన రియాక్టర్ మ్యానువల్ నుంచి మంటలు వ్యాపించాయి. ఒక్కసారిగా మాన్యువల్ టెంపరేచర్ ఎక్కువ అవ్వడంతో  బ్లాస్ట్ అయ్యింది ఈ ప్రమాదంలో ముగ్గురు కార్మికులు ఒక ఎంప్లాయ్ ప్రమాదం చోటుచేసుకుంది. వీరి ముగ్గురిదీ జార?ండ్ కి చెందిన వారు, విజయనగరం జిల్లాకు చెందిన మరొక కెమిస్ట్  తీవ్ర గాయాలు పాలయ్యారు. జార?ండ్ రాష్ట్రానికి చెందిన  రొయా ఆర్జీ, లాల్ సింగ్, ఆయుఖాన్ ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర గాయాల పాలయ్యారు. అలాగే విజయనగరం జిల్లాకు చెందిన సూర్యనారాయణ అనే కెమిస్ట్ గాయాల పాలయ్యాడు. గాయపడిన వారిని విశాఖ ప్రైవేట్ ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం తరలించారు.  వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఫార్మా పరిశ్రమల్లో వరుస



ప్రమాదాలు కార్మికులను, తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రమాద స్థలికి  అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణ, ఎస్పీ దీపికా పాటిల్, ఎమ్మెల్యే పంచికర్ల రమేష్ బాబులు చేరుకొని పరిస్థితిని  పరిశీలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు సెనర్జీన్ కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు అలాగే అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మీడియాతో మాట్లాడారు. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు త్వరలోనే సేఫ్టీ ఆడిట్ నిర్వహణతో పాటు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కాగా, ఫార్మా ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. రాష్ట్ర హెూం మంత్రి, ఇతర   ఉన్నతాధికారులు తక్షణమే సంఘటనా స్థలికి చేరుకొని  అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కనీసం ఈ ఫార్మా ఇండస్ట్రీ వల్ల ఎలా ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారు ఎందుకిలా అవుతుంది అని తగు జాగ్రత్తలు ఎందుకు పాటించలేదని యాజమాన్య నిలదీయకుండా వెళ్లిపోయారు  ఈ ఇండస్ట్రీ వల్ల రాజకీయ రాబందులకే బాగా అవకాశముంది ఎందుకంటే ప్రజలు ఎలా పోయినా పర్వాలేదు వీళ్ళకి కావలసింది ముడుపులు వెలకట్టలేని ప్రాణం విలవిలాడుతుంటే కనీసం కూడా ఈ రాబందులికి కన్నీటి చుక్క కూడా కరగలేదు పరవాడ గ్రామంలో అచ్యుతాపురం మండలంలో ఎన్నో విష వాయువు లాంటి ఫార్మా కంపెనీలు తీసుకొచ్చి పేద ప్రజలు భూములు లాక్కొని ఉద్యోగాలు ఇప్పిస్తామని వాళ్ల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు కార్పొరేటర్లు మంత్రులు ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఇలా ఎందరో వీళ్ల పొట్ట కొట్టి సంపాదిస్తున్నారు అమాయకమైన నిరుద్యోగులని ఉద్యోగాలు ఇప్పిస్తామని తక్కువ డబ్బులతో కాంట్రాక్టర్ తీసుకొని బలి పశువుల హింసల ఈయన ఇస్తున్నారు ఈ బానిస బతుకులు అమ్మలకు కడుపు



కోతలాగా మిగిలిపోతుంది తప్ప ఏం ప్రయోజనం లేదు ఇన్ని ప్రభుత్వంలు మారినా సరే ఇదే తీరు ఎంతమంది కలెక్టర్లు వచ్చినా ఎంతమంది మంత్రులు వచ్చిన ఈ ఇండస్ట్రీలు చిన్న రవ్వ కూడా కదపలేని వైనం ఎక్కడ కూడా సేఫ్టీ పాటించలేని స్థితిలో



మిగిలిపోయింది చినుకు పడితే చాలు విసవాయివులు గాలిలోకి వదిలేస్తున్నారు కనీసం ఈ వేస్టేజ్ వాటర్ సముద్రానికి డ్రైనేజీకి పంపించవలసిన వేస్ట్ వాటర్ కాలువలు ద్వారా చెరువుల్లోకి వదిలేస్తున్నారు ఎన్నో మూగజీవులు ముత్య వాటా పడ్డాయి ఇండస్ట్రీ యాజమాన్యాన్ని ఎదిరించలేదు ఏదైనా డబ్బు చిన్నాచిటిక ఎంత పలుకుబడి ఉన్నా డబ్బుతోనే చలగాటం  అమాయకమైన ప్రజలు ప్రాణాలు కూడా డబ్బుతో చెలగాటం ఈ ఫార్మా ఇండస్ట్రీ వల్ల ఎంతోమందికి కిడ్నీ వ్యాధులు మలేరియా చిన్నపిల్లలకు పల్స్ పోలియో కూడా వ్యాపిస్తుంది విషవాయువులు పీల్చలేక ఉక్కిరిబిక్కిరయ్యారు ఉన్నారు ప్రజా ప్రతినిధులకి అధికారులకి అలా చూస్తూనే ఉన్నారు తప్ప ఏం ప్రయోజనం లేదు ఎందుకంటే వీళ్ళకి నెలవారీగా మామూలు వచ్చేస్తున్నాయి  అందుకే నోరు మెదపలేని ఒక వైనంలా చోటు చేసుకుంది ఎవరు ఎలా పోతారు నాకేంటి అనే ధీమా బెంజ్ కార్ లో తిరుగుతున్నారు రాజకీయ నాయకులు వీళ్ళ మన పాలించేది మంచి మాటలు చెప్తూ అమాయకమైన ప్రజల రచ్చబడుతూ అది చేస్తాం ఇది చేస్తాం అని ప్రజలు నమ్మించి వాళ్ల భూములు లాక్కొని ఇప్పుడు మాకు తెలీదంటూ వెర్రి ముఖాలు వేస్తున్నారు పాపం కొంతమంది అమాయకమైన ప్రజలు రోడ్డు పాలు అయిపోయారు మరికొందరు దిక్కుతోచలేని స్థితిగా మీ పని లేక ఈ ఫార్మా ఇండస్ట్రీలు కాంటాక్ట్ లు దగ్గర పనిచేస్తున్నారు. ఒక బానిసల ఈ కాంట్రాక్టు వినియోగించుకుంటున్నారు కార్మికులకి పిఎఫ్ కూడా కడుతున్నాను అని చెప్పి వాళ్ళ దగ్గర డబ్బులు గుంజేస్తున్న కాంట్రాక్టర్లు పతి కంపెనీలో ఈ కాంట్రాక్టులకి టెండర్లు కావాలంటే కంపెనీ హెచ్ఆర్ కి ముడుపులు ఇవ్వాల్సిందే లేదంటే ఏదైనా వస్తువు కొనిస్తే కాంట్రాక్టు ఇస్తాడు అని వాస్తవాలు వస్తున్నాయి ఒక బానిసల బతుకుతున్న కార్మికులు కార్మిక విప్లవం ఏది ఎక్కడుంది అని ప్రశ్నే తప్ప ఎవ్వరు ముందుకు రారు బతుకు తీరి కోసం బానిసలు బతికే గాలిలో కలిసిపోయింది ఎందరో అమాయకులు బలి !కోట్లు సంపాదిస్తున్న అధికారులు నాయకులు ఎన్నెన్నో ఘోరాలు ఎన్నెన్నో సంఘటనలు పత్రిక వార్తలు వచ్చిన డబ్బుతో కొనేస్తున్న ఈ ఫార్మాసిటీ ఈ ప్రజలందరూ ఒక్కసారిగా తిరగబడితే ఈ ఫ్యాక్టరీ ముగించవచ్చు కానీ ఎవరూ ముందుకు రారే ఎందుకంటే భయం కొండను కరగదీయలేదని భయంగా ఏర్పడింది అందుకే ఈ ఫార్మాసిటీ వాళ్లు వాళ్ళకి ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారు అందుకే ఈ ఫార్మా సిటీ ప్రాంతంలో గాలి కాలుష్యం, నీటి కాలుష్యం .. ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రజల జీవనం సాగిస్తున్నారు నిత్యం ఏదో ఒక ఘటన చోటు చేసుకోవటంతో పరవాడ మండలంలో ఫార్మాసిటీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వల్ల అక్కడ ఏం జరుగుతుందని భయం ఈ కాలుష్య ఆకాశంలో మబ్బుల్లోగా కాసారంగా ఆ ప్రాంతమంతా మారుతుంది. అక్కడ గాలిలోనూ విషవాయువులు చేరి గాలి కాలుష్యం అయ్యింది. ఇక ఫార్మా కంపెనీల నుండి విడుదలయ్యే విషవాయువుల వల్ల ప్రజలు అనేక జబ్బుల బారిన పడుతున్నారు. ప్రతిరోజు ఫార్మా కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులు ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో బిక్కుబిక్కుమంటూ పనిచేస్తున్నారు. ఇక్కడ వందలాది కంపెనీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిస్సా, చత్తీస్ ఘడ్, ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన పొట్టకూటి కోసం వారు పనిచేస్తుంటారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికులు ఎప్పటికప్పుడు కొత్తగా ఊరు వాళ్ళని చేరుతుంటారు. వారికి రక్షణగ ఉండదు తక్షణమే ఈ ఫార్మాసిటీ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని ప్రజలందరూ డిమాండ్ చేస్తున్నారు అలాగే భూములు పోయిన వాళ్ళు కూడా ఈ ఫార్మా ఇండస్ట్రీని మూసేయాలని గగ్గోలు పెడుతున్నారు.

శుభోదయం

శనివారం - 24 -ఆగష్టు - 2024

## బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీషకి జన్మదిన శుభాకాంక్షలు

## అబ్దుల్ కలాం ఫౌండేషన్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్):బాపట్ల పార్లమెంట్ మహిళల అభ్యున్నతికి అనునిత్యం కృషిచేసే మహిళ బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష అని బాపట్ల అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ అన్నారు. శుక్రవారం బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ సతీమణి జన్మదిన సందర్భంగా బాపట్ల ఏరియా వైద్యశాలలో పఠాన్ రాజేష్ వారి బృందం కలిసి గర్భిణీలకు మరియు వార్డు లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పటాన్ రాజేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శిరీష గారు బాపట్ల విచ్చేసి బాపట్ల పార్లమెంట్ విభాగం లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆమె సందర్శించి అందరితో కలసి మమేకమవడం ఎంతో శుభ పరిణామం అని ఆయన అన్నారుబాపట్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క మహిళల కష్టసుఖాల్లో బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష గారు ఉంటారని పటాన్ రాజేష్ తెలియజేశారు ఈ కార్యక్రమం లో బాపట్ల ప్రభుత్వం ఆసుపత్రి సూపెరడెంట్ సిధార్ద్,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం



బాపట్ల పట్టణం, (శుభోదయంన్యూస్) ఆగస్టు 23: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి స్వర్ణ గ్రామాలు అభివృద్ధి చేయడమే



ప్రభుత్వం ధ్యేయమని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ సంబంధింత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ చెక్ పవర్ వున్న ఏకైక నాయకుడు సర్పంచ్ అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం సర్పంచ్ లను కేవలం ఉత్సవ విగ్రహాలు గా చూసిందన్నారు సంపద సృష్టించి అభివృద్ధి చేయటం నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోదంలి 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన స్వయంసమృద్ధితో పంచాయతీలు కళకళలాడాలి గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవం గ్రామ ప్రత్యేకతలకు బ్రాండ్ రావాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం సోషల్ ఆడిట్ పకడ్బందీగా చేపడతా మువెన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నాము దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేయనున్నారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన దేశంలో ఎన్నడూ లేనట్లుగా ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ శాఖలైన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చిచేందుకు మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ప్రజలకు ప్రమాదకరంగా పటేల్ నగరం రోడ్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) : బాపట్ల పట్టణం చిల్ రోడ్ సెంటర్ వద్ద గల పటేల్ నగరం నాలుగవ లైను ఇండియన్ బ్యాంకు రోడ్డు చివరలో ఎడమ చేతి వైపు రోడ్డులో ఇసుక చెట్లు జెసిపి తో శుభ్రపరిచారు కానీ రోడ్డు మీద ఇసుక రాళ్లు ఉండి బళ్ళు స్లిప్ అవుతున్నాయి రోడ్డుమీద ఇసుక రాళ్లు సుభ్రపరచపోవడం వల్ల ఇబ్బందికరంగా ఉంది దయచేసి మున్సిపల్ అధికారులు వెంటనే మున్సిపల్ వర్కర్స్ తో శుభ్రపరుస్తారని కోరుతున్న స్థానిక ప్రజలు.

## హైదరాబాద్ ఏమ్మెల్సీ యమ్.యస్

### ప్రభాకర్ రావు కుమారుడి వివాహంలో పాల్గొన్న కర్క నాగరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ):నగరంలో అతిధి కన్వెన్షన్ హాల్ లో జరిగిన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మాజీ విప్, హైదరాబాద్ ఏమ్మెల్సీ యమ్.యస్ ప్రభాకర్ రావు గారి కుమారుడు అభిషేక్ రావు వివాహానికి టీపీసీసీ ప్రధానకార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ శ్రీమతి పి.విజయారెడ్డితో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు. అనంతరం నూతన వదువు వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సదామహేష్, కర్కమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

### వారంలోపు ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### అధికారులపై మండిపడ్డ కదిరి ఎమ్మెల్యే కందికుంట



నల్లచెరువు, ( శుభోదయం న్యూస్ ): వారంలోపు ప్రజా సమస్యల పరిష్కరించాలని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అధికారులపై మండిపడ్డారు.శుక్రవారం మండల పరిధిలోని పంతల చెరువు గ్రామ పంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజలు ఆయనకు పూలమాలలతో హారతి పల్లాలతో ఘనస్వాగతం పలికారు. మొదట అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపల్లి గ్రామంలో మొక్కలు నాటారు.అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలతో ముచ్చటించారు.వారి బాగు క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఉపాధి హామీ కూలీలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం పంతల చెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా గ్రామసభలు నిర్వహించడం



జరుగుతుందన్నారు.పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో నిర్వహిస్తున్న మొదటి గ్రామసభ సమావేశం ఇదేనన్నారు. ప్రజలు తమ మీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు వారి సమస్యలను పరిష్కరించే దిశగా మనం అడుగులు ముందు వేయాలని నాయకులను అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే లో వచ్చే వినతులను తప్పనిసరిగా ఆ వారంలోపు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.గతవారం గ్రీవెన్స్ డే లో వచ్చిన వినతులను పరిశీలించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని అధికారుల పై మండిపడ్డారు.గ్రామసభలంటే సమస్యల పరిష్కార వేదికగా ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు.గ్రామసభలో వెల్లువెత్తిన ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యత మనందరి పైన ఉందన్నారు.నాయకులు పోస్టుల కోసం ప్రతిసారి నా వద్దకు తిరగకుండా మండలాలలో అభివృద్ధి జరిగే విధంగా చూడాలని హెచ్చరించారు.పార్టీ కోసం నా గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకుడు నాకు గుర్తున్నారన్నారు.భవిష్యత్తులో తప్పనిసరిగా వారికి న్యాయం చేస్తానని తెలిపారు. అనంతరం గ్రామసభలో వచ్చిన వినతులను ప్రజల వద్ద నుంచి సేకరించారు.వీలైనంత తొందరలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.భూ సమస్యలు,పౌరసరఫరాల రేషన్ కార్డ్ సమస్యలు,వితంతు,వృద్ధ పెన్షన్లు ప్రతి ఒక్కటి ఆయా శాఖల అధికారులు పరిష్కరించే దిశగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్,మాజీ ఎంపీపీ తాటిచెర్ల బాబు సాబ్,మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ నాయుడు, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, ఎంపీడీవో శకుంతల,ఏపిఎం రవీంద్ర, ఏపీవో మంజుల, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీడుకోలు సమావేశ కార్యక్రమం




దోమ, (శుభోదయం న్యూస్ ):దోమ మండల పరిధిలోని తిమ్మయపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శారద మూడు సంవత్సరాలు,కవిత తొమ్మిది సంవత్సరాలు ఉపాధ్యాయురాళ్ళుగా పనిచేశారు, వీరు బదిలీపై వేరే పాఠశాలకు బదిలి కావడంతో వారిని గ్రామ ప్రజలు జి.వెంకటయ్య,ఈడిగి రమేష్ గౌడ్,సి.సాయిరామ్, యం.అంజిలయ్య,యం.రాఘవేందర్, సి.రమేష్,యండి.యబద్దీన్,హెచ్.శేఖర్, ఎ.యాదయ్య,సి.శ్రీనివాస్,యం.బాబయ్య, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయురాళ్ళు మాట్లాడుతూ ఈ గ్రామ పాఠశాలలో పనిచేయటం చాలా గర్వంగా ఉందని మమ్మల్ని గ్రామ ప్రజలు స్వంత మనుషులుగా చూసారని మమ్మల్ని సన్మానించి వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింలు,భాగ్యలక్ష్మి,విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి..



దోమ, (శుభోదయం న్యూస్ ): పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శుక్రవారం గుండాల గ్రామానికి చెందిన ధాతన, దిర్సంపల్లికి చెందిన కనికి రెడ్డి కుటుంబాలలో జరిగిన వివాహాలకు హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి,సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి, దోమ మండల వైస్ ఎంపీపీ మల్లేశం,మాజీ ఎంపీటీసీ నవాజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పసుపుతో అమ్మవారి అద్భుత రూపం భక్తితో చిత్రించిన రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ): శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి అమ్మ వారి చిత్రాన్ని పసుపు ఉపయోగించి అద్భుతంగా చిత్రాన్ని రూపొందించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి. రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ వారికి పసుపు అంటే చాలా ఇష్టం. అందుకే పసుపును మాత్రమే ఉపయోగించి అమ్మవారి చిత్రాన్ని చిత్రించానన్నారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) ఆగస్టు-23: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆసుపత్రిలోని ఓపి బ్లాక్ ను పరిశీలించిన కలెక్టర్ ప్రతిరోజు వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు రోజుకు దాదాపు 800 మంది ఔట్ పేషెంట్ నమోదవుతున్నాయని అధికంగా వైరల్ జ్వరాలకు సంబంధించిన కేసులు వస్తున్నాయని వైద్యాధికారులు తెలుపగా ఏ ప్రాంతం నుంచి ఎక్కువగా వైరల్ జ్వరాల ఓపి కేసులు వస్తున్నాయో నివేదికను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు.ఆసుపత్రిలో జనరల్ వార్డ్ ఐసియూ ఆపరేషన్ థియేటర్ లను కలెక్టర్ పరిశీలించారు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రస్తుతం 72 మందికి ఇన్ పేషెంట్ సేవలు అందిస్తున్నామని అధికారులు తెలుపగా ఆసుపత్రిలో అవసరమైతే పడకల సంఖ్య పెంచే విధంగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆసుపత్రికి వైద్యుల సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అవసరమైన మందులు ఉచితంగా అందజేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న ఆయుష్ కేంద్రం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుందూరు వారి వివాహ వేడుకల్లో మోపాడు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామ వాస్తవ్యులు సంధి రెడ్డి శంకర్, పద్మ దంపతుల కుమార్తె శ్రావణి, సిరిసిల్ల వాస్తవ్యులు కుందూరు సుబ్బారావు రమణమ్మ దంపతుల కుమారుడు నాగేంద్రబాబుల వివాహ వేడుకలు శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో మోపాడు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు దారపనేని సుబ్బారావు, గుర్రం వెంకటేశ్వర్లు, మేడసాని వెంకటేశ్వర్లు, పచ్చావా బాబు, కోటపాటి నరసింహారావు, దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి సుధాకర్, ఉప్పు గళ్ళ లెనిన్, తెలజాల ప్రసాదు, బింగి నారాయణ, రాయవరపు మాల్యాద్రి చౌదరి దంపతులు, వేమూరి ప్రభాకర్, సంధి రెడ్డి వారి బంధుమిత్రులు, కుందూరు వారి బంధుమిత్రులు, రాయవరపు వారి బంధుమిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## ఎక్కడ అవసరమో అక్కడే అభివృద్ధి పనులు చేయాలి

### నాయకుల వ్యక్తిగత అవసరాల అభివృద్ధి వద్దు

### గ్రామ సభలో మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్



నల్లచెరువు ( శుభోదయం న్యూస్ ) : మండలంలో ఎక్కడ అభివృద్ధి అవసరం ఉందో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేయాలని నాయకుల వ్యక్తిగత అభివృద్ధి అవసరం లేదని మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయం-1 నందు ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో




ప్రజలకు అవసరమగు అభివృద్ధి పనులు చేయాలన్నారు.ప్రజలు మనలను నమ్మి ఓట్లు వేసినందుకు వారికి అభివృద్ధి రూపంలో మనం రుణం తీర్చుకోవాలాన్నారు. అధికారులు ప్రజా సమస్యలను త్వరితగతన పరిష్కరించే విధంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం మండల సీనియర్ నాయకుడు దాదేం శివారెడ్డి మాట్లాడుతూ గ్రామ సభలలో వచ్చిన వినతులను అధికారులు వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కొరకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో తెలపాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాబుసాబ్,మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ,ఉప సర్పంచ్ వాదలపల్లి జుబేదా,ఎంపీటీసీ అల్లాపల్లి లక్ష్మీదేవి,నాయకులు నరసింహారెడ్డి,మహబూబ్ బాషా,షరీఫ్,అధికారులు పంచాయతీ కార్యదర్శి వసుంధర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు బోనస్ పంపిణీ

### నగదును పంపిణీ చేసిన కృష్ణ మిల్క్ యూనియన్



బల్లికురవ (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని ముక్తేశ్వరం గ్రామం నందు కృష్ణ మిల్క్ యూనియన్, విజయ డైరీ వారు గడిచిన నాలుగు నెలలు అనగా ఏప్రిల్ 2024 నుంచి జూలై 2024 వరకు నూటికి ఏడు శాతం చొప్పున అనగా ఒక లక్ష నలభై ఏడువేల రూపాయిలు ముక్తేశ్వరం గ్రామంలో పాడి రైతులకు బోనస్ నగదును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మిల్క్ యూనియన్ వారు మాట్లాడుతూ మొట్ట మొదటిగా బోనస్ నగదు అందజేస్తున్న ఏకైక సంస్థ కృష్ణ మిల్క్ యూనియన్ విజయ డైరీ నే అని అన్నారు.సుమారుగా ఒక కోటి డబై లక్షల రూపాయలు బోనస్ నీ ప్రకాశం జిల్లా పాడి రైతులకు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్, ప్రకాశం జిల్లా మేనేజర్ హెచ్చు దిలీప్ కుమార్, సూపర్వైజర్ జి. సుబ్బారెడ్డి మరియు ముక్తేశ్వర సంఘం అధ్యక్షులు సబ్నివిస్ బాలకృష్ణ మరియు పాలు పోసే పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

### బీరవల్లి పాయ సర్పంచ్ పసుపులేటి వెంకట స్వామి



రాజుపాలెం, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలోని సచివాలయం 2 లో బీరవల్లి పాయ గ్రామం సర్పంచ్ పసుపులేటి వెంకట స్వామి ఆధ్వర్యంలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా గ్రామాలోని సమస్యలు పరిష్కరించి స్వర్ణ గ్రామాలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వం ధ్యేయమని పేర్కొన్నారు. అలానే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ సంబంధింత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని తెలియజేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట స్వామి మాట్లాడుతూ చెక్ పవర్ వున్న ఏకైక నాయకుడు సర్పంచ్ అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం సర్పంచ్ లను కేవలం ఉత్సవ విగ్రహాలు గా చూసిందన్నారు.కానీ సంపద సృష్టించి అభివృద్ధి చేయటం కూటమి ప్రభుత్వం కే సాధ్యం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు దేశంలోనే మొదటిసారి భారీ స్థాయిలో ఒకే రోజు గ్రామ సభల నిర్వహణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులకు ఆమోధం 9 కోట్ల పని దినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పన స్వయంసమృద్ధితో పంచాయతీలు కళకళలాడాలి గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవం గ్రామ ప్రత్యేకతలకు బ్రాండ్ రావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ సూరారెడ్డి సచివాలయం సిబ్బంది పసుపులేటి శ్రీను వెంకటేశ్వర్లు చక్కర పని ఓబయ్య చిన్న పుల్లయ్య సుబ్బారావు వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలభాగస్వామ్యంతోనే గ్రామాలాభివృద్ధి..

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి




కావలి, (శుభోదయంన్యూస్ ):మనగ్రామాలఅభివృద్ధి ఇప్పుడు మనచేతుల్లోనే ఉందని, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి అన్నారు.. శుక్రవారం అల్లూరుమండలం నార్త్ ఆములూరు, బోగోలుమండలం జువ్వలదిన్నె, కావలిరూరల్ మండలంతుమ్మలపెంటలో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో నమోదు చేసుకున్న ప్రతికుటుంబానికిఒక ఆర్థికసంవత్సరంలో 100 రోజుల వేతనంతోకూడిన ఉపాధిచూపించబడుతుందని, గ్రామంలోని ప్రతిఒక్కరికి జాబ్ కార్డుఅందేలాచూస్తామని తెలిపారు.. పనికోరిన 15 రోజుల్లోనే పనిపొందేహక్కు కల్పిస్తున్నామని, కోరిన 15 రోజుల్లోపు పనికల్పించనట్లయితే పని కోరినతేదీనుంచి నిరుద్యోగ భృతి పొందేహక్కు కల్పిస్తున్నామని తెలిపారు.. గ్రామంలో ఉన్నసమస్యలను, గ్రామస్తులఅభిప్రాయాలను తీసుకొని, గ్రామస్తుల భాగస్వామ్యంతో



గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని, వీటిని ఈ గ్రామ సభలో ఆమోదించబోతున్నామని తెలిపారు.. ప్రతి ఒక్క పనిని పరిగణన లోకి తీసుకోవటం జరుగుతుందని తెలిపారు.. వ్యవసాయ అనుబంధ పనులు, నీటి సంరక్షణ పనులు మౌలిక సదుపాయాల కల్పన పనులు వ్యక్తిగత లబ్ధినిచ్చే పనులు ఇలా నాలుగు రకాలుగా పనులను విభజించడం జరిగిందని తెలిపారు.. స్వర్ణ గ్రామపంచాయతీ అమలులో భాగంగా గ్రామసభలను నిర్వహించుకుంటున్నామని గృహ అవసరాల కల్పనలో భాగంగా విద్యుత్ కనెక్షన్, కుళాయి ఏర్పాటు, మరుగుదొడ్డి సదుపాయం, ఎల్ పిజి గ్యాస్ సదుపాయాలను గ్రామపంచాయతీలోని అన్ని కుటుంబాలకు అందించబోతున్నామన్నారు.. సాధారణ సదుపాయాల మెరుగుదల లో భాగంగా నీటి సరఫరా పథకం, డ్రైనేజీ సదుపాయం, ద్రవ్య వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంటు రోడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి సేవలను అందించబోతున్నామన్నారు.. మెరుగైన అనుసంధాన రోడ్లలో భాగంగా ప్రతి గ్రామం నుంచి మార్కెట్, పట్టణాలకు వెళ్లేందుకు గ్రామ పంచాయతీ నుండి లింక్ రోడ్లు నిర్మించబోతున్నామన్నారు.. స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సుస్థిర గ్రామీణ జీవన పరిస్థితులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.. నీటి సంరక్షణ పనులు, పండ్లతోటలు, మల్బరీ తోటలను అభివృద్ధి పరచబోతున్నామని, అలాగే పశువుల షెడ్లు నిర్మించబోతున్నామని తెలిపారు.. సంవత్సరంరోజులకు సంబందించి ప్రజలనుండి వినతులుతీసుకొని పనులుపూర్తి చేసేవిధంగా మహత్తర ప్రణాళిక రూపొందించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెలపవన్ కళ్యాణ్, విద్యాశాఖమంత్రినారాలోకేష్ లకు ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎపిడి మృధుల, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడివోలు, ఏపివో లు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం నాణ్యత ప్రమాణాలను పాటించాలి

### అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) ఆగస్టు -23: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద అందించే సన్న బియ్యం నాణ్యత ప్రమాణాలను పాటించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలతో జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలు గురుకులాలు కేజీబీవీ లు ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులకు అందిస్తున్న సన్నబియ్యం నాణ్యతను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.సన్న బియ్యం నాణ్యత పరిశీలనలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తానాబాద్ లో అందిస్తున్న సన్న బియ్యం నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.సన్నబియ్యం నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి లోపాలు ఉన్న బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ తహసిల్దార్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ నరసింహని మర్యాదపూర్వకంగా కలిసి రామగుండం ప్రాంతంలోని వైద్య సేవల పై చర్చ జరిపిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్




రామగుండం, (శుభోదయం న్యూస్): కోల్ బెల్ట్ ప్రాంతమైన రామగుండం నియోజకవర్గం లోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని రామగుండం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి రామగుండం ప్రాంతంలోని వైద్య సేవలపై చర్చ జరిపారు. అలాగే ఈ ప్రాంతంలో చాలావరకు బీద ప్రజలు ఉన్నారని వారికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని కోరారు అలాగే గోదావరిఖని ఆస్పత్రిలో కాతల్యాబ్ డయోగ్న స్టిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరచాలని మరింత సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అలాగే డాక్టర్ల సంఖ్య పెంచి సిబ్బంది కొరత లేకుండా చూడాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరారు. దీనికిగాను దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ తెలిపారు.

## ఎయిడ్స్ అవగాహనపై యూత్ ఫెస్టివల్ కార్యక్రమం




గోదావరి (శుభోదయం న్యూస్):గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ హైదరాబాద్ వారి మార్గదర్శకత్వాన యూత్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 2కే రన్, డ్రామా కాంపిటీషన్ మరియు రీల్ కాంపిటీషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వక్తలు ఎయిడ్స్ రోగ వ్యాప్తి కారణాలు మరియు నివారణ చర్యలు గురించి ప్రసంగించారు. ఎయిడ్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడడం చాలా ముఖ్యమని వివరించారు. వ్యాధిగ్రస్తులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారి జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా, ఐసీటీసీ కౌన్సిలర్ కే శంకర్, వై ఆర్ జి కే కోఆర్డినేటర్ జి మధుకర్, వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పోటీల విజేతలకు బహుమానాలు అందజేశారు.

## గుండె పోటుతో కళాకారుడు మృతి



లింగంపేట్, (శుభోదయం న్యూస్): మండలంలోని భవానిపేట గ్రామానికి చెందిన మంగలి రాజు అనే కళాకారుడు 1991 నుండి ప్రభుత్వ పతకాల అభివృద్ధి పైన కళాజాత ప్రోగ్రాంలు చేసేవాడు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ సమక్షంలో కలెక్టర్ సమక్షంలో ఎన్నో సంక్షేమ పథకాల పైన ప్రచారం చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో కూడా తెలంగాణ ధూమ్ ధామ్ కార్యక్రమాలు కూడా చేశాడు. గత ప్రభుత్వం సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు అర్హత కలిగిన కళాకారులకు ఇవ్వకుండా ఇష్టానుసారంగా నియామకాలు చేపట్టడం జరిగింది.కావున గత ప్రభుత్వం నిజమైన కళాకారులను గుర్తించలేదు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం నిజమైన అర్హత కలిగిన కళాకారులను గుర్తించి నియామకాలు చేపడతారేమో అని ఆశతో ఎదురుచూస్తూన్నాడు. కానీ ఎటువంటి నియామకాలు జరగకపోవడంతో తన కుటుంబాన్ని పోషించలేక మనస్థాపానికి గురైన మంగలి రాజు అనే కళాకారుడు గుండె పోటుతో మరణించడం జరిగింది.కళాకారుని మరణ వార్త విని గ్రామ, జిల్లా కళాకారులూ అంత్యక్రియలో పాల్గొనడం జరిగింది. కావున ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దంటే,ప్రభుత్వం అర్హత కలిగిన కళాకారులను గుర్తించి ఇంటర్వ్యూ ద్వారా నియమించాలని (భవాని కళాబృందం) భవానిపేట కళాకారులు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు కత్తూరి కిషన్, బుర్ర శంకర్ గౌడ్, పోచయ్య, వడ్ల వెంకన్న, కామారెడ్డి దేవరాజ్,రమేష్, రెడ్డి రాజయ్య, డప్పు స్వామి, శీను, నరసింహులు, సాయిలు, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ పై కేసు నమోదు

ఎల్లారెడ్డి, (శుభోదయం న్యూస్ ): మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాల్డొడ్డి శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు గండిమాసానిపేట్ గ్రామానికి చెందిన గడ్డం జగన్ గౌడ్ పై కేసు నమోదు చేయనైనది. కేసు వివరాలు ఏమనగా శ్రీనివాస్ గౌడ్ స్నేహితుడు అయినా సతీష్ ను జగన్ గౌడ్ తిడుతుండగా, శ్రీనివాస్ గౌడ్ అలా ఎందుకు తిడుతున్నావని జగన్ గౌడ్ ని అడగ్గా, జగన్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ని నువ్వు మధ్యలో ఎందుకు వస్తున్నావని, బూతు మాటలు తిడుతూ, చంపేస్తా అని బెదిరించినాడు. అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేయనైనది.ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు.

## మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను సన్మానించిన రిటైర్డ్ డిఐజి చౌటూరి వెంకటేశ్వర్లు తిరువీధుల శంకర్ ప్రసాద్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 23: రిటైర్డ్ డిఐజి చౌటూరి వెంకటేశ్వర్లు మరియు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ అడ్వకేట్ ఆధ్వర్యంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను అయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువా పుష్ప గుచ్చాంతో సన్మానించినారు యానాదులలో కూడా ఉన్నత పదవులలో వుండి డిఐజి గా రిటైర్డ్ అయిన చౌటూరి వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ సందర్భంగా తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూమన రాష్ట్రంలో 10 లక్షల జనాభా కలిగిన ప్లైన్ ఏరియా ట్రైబల్ కమ్యూనిటీకి చెందిన వీరికి ఇంకా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఓట్లు కూడా లేవని గవర్నమెంట్ పథకాలు సరిగా అందడం లేదని ఆయన అన్నారు తమరు మా యానాదులకు సహాయం చేయాలని అదే విధంగా మా యానాదులకు రాజకీయంగా నామినేటెడ్ పోస్ట్ లలో ప్రాధ్యత కల్పించాలని అయన కోరారు అయన కూడా ఇందుకు సానుకూలంగా స్పందించి నా వంతుగా యానాది ప్రజకులకు అండగా వుంటానని హామీ ఇచ్చినారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన పువ్వాడి, యారవ, బొల్లా



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : (శుభోదయం న్యూస్) : స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి తుపాకీ కి ఎదురుగా గుండెను చూపించిన వీరుడు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన పామూరు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు లాంటి నిస్వార్ధ నాయకులను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు నడవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, కొండిశెట్టి రమణయ్య, మెంటా నరసింహారావు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, ఎలమందల రహముల్లా, షేక్ సంధాని, సరాబు చంద్ర పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చేందుకే గ్రామ సభలు



సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్వ వైభవం తెచ్చే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా గ్రామసభలు ఏర్పాటు చేశారు శుక్రవారం సిద్ధవటం మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి సిద్ధవటం బొగ్గుడి వారి పల్లె, గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో కూటమి నేతలు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాలిశెట్టి హరి ప్రసాద్, జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు అతి కారి వెంకటయ్య ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా జనసేన పార్టీ నేత అతి కారి వెంకటయ్య మాట్లాడుతూ మా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి గ్రామ గ్రామాన సర్పంచుల అధ్యక్షతన సమస్యల పరిష్కారం కోసం సభలు ఏర్పాటు చేశారని గత వైసిపి ప్రభుత్వం లో జగనన్న పరిపాలనలో సర్పంచులకు గౌరవం ఎక్కడుందని పంచాయతీరాజ్ వ్యవస్థ సర్పంచులకు వచ్చే నిధులు పక్కదోవ పట్టించి బ్లీచింగ్ పౌడర్ కూడా డబ్బులు లేకుండా ఖజానా ఖాళీ చేశారని ఆయన మండిపడ్డారు ఈరోజు గ్రామ సర్పంచులకు నిధులు డైరెక్ట్ గా వారి అకౌంట్లో పడుతుందని గ్రామాల్లో సర్పంచే ఆ గ్రామానికి రాజు అని గత ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ చెప్పినట్లుగా వినాల్సిన కర్మ సర్పంచులకు పట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వంలో వైసిపి ప్రజా ప్రతినిధులు, విధులు గోల్మాల్ చేశారని సిద్ధవటం మండలంలో ఏ గ్రామ పంచాయతీలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని మా ప్రభుత్వంలో అభివృద్ధి ఏమిటో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని ఆయన అన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత హరిప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం సభలు ఏర్పాటు చేశారని ముఖ్యంగా గ్రామాల్లో త్రాగునీటి సమస్య,, విద్యుత్ దీపాలు సమస్య పరిష్కారం చూపాలని కొంతమంది ప్రజలు తెలియజేస్తున్నారని గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ నిధులు పక్కదోవ పట్టించి గ్రామాల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం సహకరించలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 2 నెలలు కావస్తుందని గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన గ్రామసభలు సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం సర్పంచులకు మా ప్రభుత్వం ఇచ్చే గౌరవం అని ఆయన అన్నారు సమస్య పరిష్కరించాలని పలు సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో గ్రామపంచాయతీలో ఉన్న నిధులు అన్ని దుర్వినియోగం చేశారని ఏదైనా సమస్య వస్తే గ్రామాల్లో మా సొంత డబ్బులు పెట్టి ప్రజా సమస్యలు తీరుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టడం చాలా సంతోషకరమని రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రజా ప్రతినిధులు ప్రెస్ మీట్ లు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేదల కడుపు నింపడానికి అన్నా క్యాంటీన్లు పెడితే విష ప్రచారం చేయడం సిగ్గుచేటని మీకు చేతనైతే వైయస్సార్ పార్టీ ఉచిత క్యాంటీన్లు అని చెప్పి నిరుపేదలకు అన్నం పెట్టండి అంతే తప్ప పేదల కడుపు కొట్టవద్దని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబుగ్రామ సర్పంచ్ బి నాగరాణి చంద్రకళ ఎంఈఓ అరుణ ఏపీవో నరసింహులు సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య ఉప సర్పంచ్ హేదాయతుల్లా, పంచాయతీ సెక్రటరీ రవి శంకర్ రెడ్డి, సుజాత, వీఆర్వోలు రేణుక, కేశవులు, ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఫారెస్ట్ సిబ్బంది తదితర శాఖ సిబ్బంది గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## సిపిఎస్ బ్లాక్ డే భాగంలో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు




పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : గత ప్రభుత్వం తెచ్చిన +. ా. వీ. ా. 28 కు వ్యతిరేకం గా జ ్రా ా బ్లాక్ డే లో భాగంగా పొడిచన్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి తమ నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా జ్రా ా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇప్పటివరకు దేశంలో హిమాచల్ ప్రదేశ్, ఝూర?ండ్, పంజాబ్, చత్తీస్గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పాత పెన్షన్ అమలులో ఉందని మన రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్ కె . కిషన్,డాక్టర్.బి దేవయ్య,పి భద్రయ్య,జి.భవాని ప్రసాద్,శివలింగగౌడ్,శివశంకర్,డి.గన్ను జి.సుబ్బారావు,పాషా, ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాజిల్ హుస్సేన్, పంతుల రమేష్,కన్నారెడ్డి పాల్గొన్నారు.

## గార్డులను బందీలుగా చేసుకున్న ఖైదీలు.. నలుగురు హతం



మాస్కో: రష్యాలోని ఓ జైల్లో సిబ్బందిపై ఖైదీలు దాడులకు పాల్పడటం కలకలం సృష్టించింది. గార్డులుగా ఉన్నవారిని బందీలుగా చేసుకోవడంతోపాటు హింసాత్మక చర్యలకు పాల్పడ్డారు.ఇస్లామిక్ స్టేట్ గ్రూపునకు మద్దతుగా పలువురు ఖైదీలు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, రంగంలోకి దిగిన రష్యా జాతీయ భద్రతా దళాలు.. నలుగురు ఖైదీలను హతమార్చాయి.మాస్కోకు ఆగ్నేయ ప్రాంతంలో 860 కి.మీ దూరంలో ఉన్న సురోవ్‌కినో జైల్లో హింస చెలరేగింది. జైలు ప్రాంగణంలో కత్తులు పట్టుకొని తిరిగిన కొందరు ఖైదీలు.. గార్డులపై దాడులకు తెగబడ్డారు. ఈ క్రమంలో నలుగురు బాధితులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిలో ఒకరు లేదా ఇద్దరు చనిపోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో స్థానిక మీడియా విడుదల చేసింది. తిరుగుబాటు చేసిన ఖైదీలను హతమార్చామని, బందీలుగా ఉన్నవారందర్నీ విడిపించామని జాతీయ భద్రతా దళం వెల్లడించింది. అయితే, ఎలా బందీలుగా చేసుకున్నారు? ఎంతమందిని విడిచిపెట్టారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. ఇదిలాఉంటే, రష్యాలోని క్రాకస్‌లో ఈ ఏడాది మార్చి 23న జరిగిన ఉగ్రదాడిలో 145 మంది మరణించగా.. వందల మంది గాయపడ్డారు. ఈ దారుణానికి తమదే బాధ్యతని ఇస్లామిక్ స్టేట్ గ్రూపు ప్రకటించింది. ఆ ఘటనలో అరెస్టైన వారికి మద్దతుగానే ఖైదీలు తాజా చర్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

# మారెళ్ళ వెంకటేశ్వర్లు 21వ వర్ధంతి సందర్భంగా

## పలు సేవా కార్యక్రమాలు





ఒంగోలు, (శుభోదయం న్యూస్) : మారెళ్ళ వెంకటేశ్వర్లు 21వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది . ఈ సందర్భంగా మారెళ్ళ వివేకానంద మాట్లాడుతూ.. మా తండ్రిగారు మారెళ్ళ వెంకటేశ్వర్లు గారిని స్మరించుకుంటూ గత 20 సంవత్సరాలు నుంచి సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకుంటున్నామని ఈరోజు శివం శరణాలయంలో వృద్ధులకు మూడు పూటలా భోజనం ఏర్పాటు చేశామని బలరాం కాలనీలో ఉషోదయ వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకు నూతన వస్త్రాలు తో పాటు పండ్లు కాయలు పంపిణీ చేశామని చెప్పారు. మీ కుటుంబాల్లో ముఖ్యమైన రోజుల్లో ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయం అన్నారు ఆకలి గొన్నవారికి పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని ఇస్తుందన్నారు. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి శివం శరణాలు స్థాపించి వృద్ధులకు ఆశ్రయం కల్పించి నగరంలో ప్రతిరోజు అనాధలకు అన్నదానం ఏర్పాటు చేయడం మానవత్వంతో కూడుకున్న మంచిపని వారికి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ మారెళ్ళ వెంకటేశ్వర్లు గొప్ప మానవతా వాది అని ఆయన మానవత్వంతో పేదలకు సహకారం అందించే వారని వారి కుటుంబంలో ముఖ్యమైన రోజుల్లో సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకొని పేదలకు ఆర్థికంగా అండగా ఉండి పదిమందికి ఆదర్శంగా మారెళ్ళ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా మాత శిశు వైద్యశాల మరియు రిమ్స్ ఆస్పత్రి వచ్చు రోగులకు తోపాటు ఒంగోలు నగరంలో 300 మంది అనాధలకు యాచకులకు పౌష్టిక ఆహారంతో కూడిన భోజనం మారెళ్ళ వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ సేవ కార్యక్రమంలో మారెళ్ళ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు వివేకానంద - సుబ్బమ్మ సుబ్బారావు- రాజేశ్వరి తో పాటు వెంకటేశ్వర్లు. మన్నం గాంధీ. నత్తల శ్రీనివాసరావు. దివ్య . అవి శా హరీష్. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి. పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ మధ్యలో సూపర్ టూరిజం



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ జలాశయం మధ్యలో ఉన్న చాకలి గట్టు, ఏలేశ్వరం కొండపై ఎకో టూరిజం అభివృద్ధికి టూరిజం ఉన్నతాధికారులు స్థలాన్ని పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర పర్యాటక, పురావస్తు శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్ ఆధ్వర్యంలో టూరిజం లాంచిలో చాకలి గట్టు చేరుకొని ఎకో టూరిజం అభివృద్ధిని పరిశీలించారు.నాగార్జునసాగర్ జలాశయంలో తెలంగాణ అటవీశాఖ సాగర్ డివిజన్ పరిధిలో ఉన్న 415 ఎకరాల వైశాల్యం గల చాకలి గట్టుపై గత కొన్ని రోజులుగా నాగార్జునకొండ, బుద్ధ వనంతో పాటు చాకలి గట్టుపై టూరిజాన్ని అభివృద్ధి చేయాలని చాలాకాలంగా ప్రతిపాదనలు జరుగుతున్నాయి. అయితే అవి అమలులోకి రాలేదు. తాజాగా పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు చాకలి గట్టును పరిశీలించారు.బుద్ధవనం ప్రాజెక్టును మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడానికి చేపట్టాల్సిన ప్రణాళిక గురించి చర్చించారు. చాకలి గట్టుపై బోటింగ్ అవకాశాలు, వాటర్ స్పోర్ట్స్, క్యాంపింగ్ లాంటివి ఏర్పాటుకై అటవీశాఖ ఉన్నతాధికారులతో కలిసి సమావేశమై పూర్తిస్థాయిలో ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. బుద్ధ వనంలో మరిన్ని నిర్మాణాలు చేపట్టడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి

### - కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేటనారాయణపేట టౌన్, ఆగస్టు 23: ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా ప ట్నాయక్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం శివారు లో సర్వే నెం.374,375లలో ఓ యజమాని తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం దర ఖాస్తు చేసుకోగా కలెక్టర్ పరిశీలించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తును యాప్ ద్వారా ఎలా పరిష్కరించాలో కలెక్టర్‌కు వివరించారు. రెవెన్యూ, నీటిపారు దల శాఖ అధికారుల నివేదికలను తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారికి కలెక్టర్ సూచించారు. మూడు శాఖల అధికారుల సమన్వయంతో ప్లాట్ రెగ్యుల రైజేషన్ స్కీంకు పరిష్కారం చూపాలని అభ్యంతరాలు ఉంటే నిలిపివేయాలన్నారు.

### విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించాలి

విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించి ఆత్మవిశ్వాసాన్ని నింపాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో రూపొందిం చనున్న యంగ్ ఆపరేటర్ క్లబ్స్ నిర్వహణపై స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాల లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మార్కులతో సం బంధం లేకుండా ఆంగ్లంలో విద్యార్థులు మాట్లాడేలా తీర్చిదిద్దాలన్నారు. ఈ ఏడాది ప్రతీ తరగతిలో ఆంగ్ల భాష సామర్థ్యాలు మెరుగుపడాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ప్రతీవారం రెండు రోజులు ప్రత్యే కంగా కేటాయించాలన్నారు. కార్యక్రమ రూపకల్పనలో విద్యాశాఖకు సహకారం అందిస్తున్న భారత్ దేఖో, ఆలోకిత్, మంత్ర, శిక్షలోకం స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ గరీమానరుల డీఈవో అబ్దుల్ ఘనీ, ఏఎంవో విద్యాసాగర్, ఏఎస్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చెరువులకు మరమ్మతులు చేపట్టాలి

### - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



ధరూరు, గ్రామీణ ప్రాంత ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తెగిన కాలువలకు మరమ్మతు పనులు తక్షణమే చేపట్టాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.మండల పరిధిలోని నీలహళ్లి గ్రామం వద్ద ప్రధాన రహదారిలో తెగిన కాలువ ను శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. అనంత రం మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కాలువల కట్టలు తెగిపోయి గ్రామస్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సమస్యలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టి తాత్కాలికంగా రాకపోకలను పునరుద్ధరించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులతో పాటు, రైతులు అవస్థలకు గురయ్యే ప్రమాదం ఉందని, వారిని దృష్టిలో ఉంచుకుని వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు వెంకటన్నగౌడ్, ఆంజనేయులు ఉన్నారు.


### సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

గద్వాల న్యూటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గట్టు మండలం గొర్లఖాన్‌దొడ్డి గ్రామానికి చెందిన పవిత్రకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు ఆనంద్‌గౌడు, తిమ్మప్ప, మేస్త్రీ తిమ్మప్ప తదితరులున్నారు.

### బాధిత కుటుంబానికి అండగా ఉంటా

గట్టు : కార్యకర్త కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం తుమ్మలపల్లి గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన నర్సింహులుగౌడ్ నివాసానికి వెళ్లిన ఆయన బాధితుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్ చెన్నరాయుడు, గ్రామ నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## నిండుకుండలా శ్రీశైలం.. మరోసారి గేట్లు ఎత్తే అవకాశం



శ్రీశైలం: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుకుంటోంది.జలాశయం నిండుకుండలా మారడంతో మరోసారి గేట్లు ఎత్తే అవకాశం కనిపిస్తోంది. శ్రీశైలానికి ఎగువ ప్రాంతాల నుంచి 1.37 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం గరిష్ఠ స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.2 అడుగుల నీరు ఉంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలకు గానూ, ప్రస్తుతం 210.99 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. విద్యుదుత్పత్తి ద్వారా 69,132 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.